


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 27TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 180 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 27 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 180 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## విమర్శలతో పాపాలను కడక్కోలేరు

ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్



## హైడ్రా చర్యలతో
# చెరువులకు కళ

### బతుకమ్మ కుంటకు దక్కిన మోక్షం



**హైదరాబాద్,సెప్టెంబర్26:**
హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను అమలు చేస్తోంది. బతుకమ్మ కుంటను రక్షించడం ఓ పెద్ద విజయంగా చూడాలి. నిజానికి శుక్రవారం ఇది ప్రారంభం కావాల్సి ఉన్నా వర్షాల కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే అనేక చెరువులకు హైడ్రా విముక్తి కలిగించింది. అనేక ఆక్రమణలను తొలగించింది.
కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొ నేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్‌ఆర్‌ఎస్‌సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్‌ఆర్‌ఎస్‌సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది.

# బీహార్‌లో ఎన్నికల తాయిలం

### ఒక్కో మహిళ ఖాతాలో పదివేలు
### మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం




న్యూఢిల్లీ/పాట్నా,సెప్టెంబర్26:
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా



## మరోమారు ట్రంప్ సుంకాల
# బాదుడు

### ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్
### భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు



# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

### తడిసి ముద్దయిన నగరం
### ఇబ్బందులు పడ్డ నగర వాసులు
### పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్
### కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్,సెప్టెంబర్26:**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరిం చాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్,



## కార్గో రవాణాలో గుజరాత్
# తర్వాత మనమే

**నాలుగు కొత్త పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుంది**
**నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు**
**లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పని**
**త్వరలోనే ఐటీ హబ్‌గా విశాఖపట్టణం**
**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**



**అమరావతి,సెప్టెంబర్26:**
కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే ఉన్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కొత్తగా వచ్చే నాలుగు పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుందన్నారు. పోర్టుల నిర్మాణంలో టార్గెట్‌లు

## చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు
# సిఎం నివాళి



## నూతన డిజిపిగా
## శివధర్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్26: తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. శివధర్ రెడ్డిని

# హైడ్రా చర్యలతో చెరువులకు కళ

ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్‌సీ పటాలు ఉపయోగపడతాయి. ఎన్ఆర్ఎస్‌సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత
పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

వాషింగ్టన్,సెప్టెంబర్26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు. అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట,~దూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్,
అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే

పెట్టుకుని పనిచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా వస్తున్నాయి. రవాణాకు ఇన్‌లాండ్ మార్గాలు ఉపయోగించుకుంటాయి. ప్రపంచంలో నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పనిచేస్తున్నారు. ఆ రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం అని వివరించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వైకాపా పాలనలో పరిశ్రమల యజమానులను బెదిరించి పంపించేశారు. దాంతో పెట్టుబడి దారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది. వైకాపా హయాంలో రాష్ట్రం ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం. అన్ని రకాలుగా అండగా ఉంటామని పెట్టుబడి దారులకు నమ్మకం కల్పించాం. త్వరలోనే విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది. విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వస్తున్నాయి. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. డిమాండ్ మేరకు టెర్మినళ్లు, రన్‌వేలు విస్తరిస్తాం. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ సరసన విజయవాడను చేర్చాం అని చంద్రబాబు వివరించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు- అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్‌లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు- పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు-. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు- చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీ-తో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోందన్నారు. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక భూములు, ట్రాఫిక్ పరిస్థితులు చూసి రోడ్లు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. హైవేల్లో రూ.లక్షన్నర కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా మార్చే అవకాశముంది. రైల్వేలో హైదరాబాద్- బెంగళూరు, హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగు తున్నాయి. మన రాష్ట్రంలో రైల్వేలో 145 రకాల పనులు జరుగుతున్నాయి. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభించాం. దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ అంశాలపై దృష్టి సారించాం. నియోజకవర్గాల్లో జరిగే అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలి. లాజిస్టిక్స్‌పై రూ.2.5లక్షల కోట్లు- ఖర్చు పెట్టే అవకాశం ఉంది. కియా కోసం 8 నెలల్లో రిజర్వాయర్ పూర్తి చేసి నీరు ఇచ్చాం. పక్క రాష్ట్రాలకు వెళ్తామన్న అనేక కంపెనీలను ఏపీకి తెచ్చాం. సత్సంబంధాలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి.. బెదిరిస్తే రావు. పరిశ్రమలను ఇక్కడికి తెచ్చేందుకు అనేక కష్టాలు పడ్డాం అని అన్నారు..

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

### అప్రమత్తం అయిన ప్రభుత్వం
### అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్,సెప్టెంబర్26(ఆర్ఎన్ఎ):రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో -టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మీ ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

## నూతన డిజిపిగా శివధర్ రెడ్డి

నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.

## విమర్శలతో పాపాలను కడక్కోలేరు

### ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆం



హైదరాబాద్,సెప్టెంబర్26: బిఆర్ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి
పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

## చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

**నల్లగొండ,సెప్టెంబర్26**

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణలో తొలి భూపోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ 130వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో నాగర్జున సాగర్ రోడ్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర సక్సేనా. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడరు.

# ఆర్టీసీ యాత్ర దానంకు సహకరించాలి.

## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి
## ఆర్టీసీ ప్రగతి నివేదిక పత్రిక ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్







**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:-**
ఆర్టీసీ యాత్ర దానం కార్యక్రమానికి దాతలు సహకరించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.శుక్రవారం కేసముద్రం వ్యవసాయం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆర్టీసీ ప్రగతి నివేదిక పత్రికలను కేసముద్రం మండల నాయకులు,ఆర్టీసీ టూర్ ప్యాకేజ్ ఆఫీసర్ ఎం.ఆర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు మానుకోట డిపో మేనేజర్ కళ్యాణి ఆధ్వర్యంలో చేపడుతున్న ఆర్టీసీ యాత్ర దానం కార్యక్ర మానికి స్వచ్ఛంద సేవా సంస్థలు,సంఘ సేవకులు, లయన్స్, రోటరీ క్లబ్ వారు సహకరించి పేద ప్రజలు, పేద విద్యార్థులు,వృద్ధాశ్రమంలోని వృద్ధులకు,మెరుగైన వ్యవసాయం చేయుట కొరకు రైతులు వివిధ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అవగాహన కల్పించుటకు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణించేందుకు ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,టీపీసీసీ సభ్యులు గూగులోతు దస్రూ నాయక్,సీనియర్ నాయకులు బండారు దయాకర్,బండారు వెంకన్న,పోలేపాక నాగరాజు,బానోత్ వెంకన్న, తరాల సుధాకర్,బానోత్ బాలు నాయక్,శేఖర్,బీల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి స్థానిక హరిహర గార్డెన్ నందు నిర్వహించిన కేసముద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వితీయ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు అందజేశారు.అదే విధంగా కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏ వన్ మైసూర్ బేకరీ ని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి,నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అమీనాపురం శివారు లోని కేజీకేఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కల్వల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాజేష్ కుమారుడుకు పంచ కట్టించుట,కుమార్తె శారీ ఫంక్షన్ కు మార్కెట్ చైర్మన్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉపాధ్యాయుడు పి. రామయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవ సభకు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరై ఉపాధ్యాయుడు రామయ్య అంకిత భావం, వృత్తినిబద్ధతతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దిన తీరును కొనియాడి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ప్రజా ప్రతినిధుల అసమర్ధత వల్లే రహదారులు ధ్వంసం

**ఇసుకాసురుల అత్యాశకు 120 కిలోమీటర్ల జాతీయ రహదారి ధ్వంసం**
**గడిచిన రెండేళ్లలో అనేక ప్రమాదాలు**
**భద్రాచలం నుండి వెంకటాపురం వరకు జాతీయ రహదారిని పునర్మించాలి**
**ఈనెల 29న సిపిఎం ఆధ్వర్యంలో లక్ష్మి నగర్ నుంచి భద్రాచలం సబ్ కలెక్టర్ వరకు మహా పాదయాత్ర**
**పాత్రికేయుల సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ : పట్టణంలోని స్థానిక చంద్రరావు భవనం లో సిపిఎం పార్టీ ముఖ్య విలేకరుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ. భద్రాచలం నుండి వాజేడు వరకు ఉన్న జాతీయ రహదారి అతి దారుణంగా తయారైందని ప్రజా ప్రతినిధుల అసమర్ధత కారణంగా అతికలోడుతో అక్రమ ఇసుకను భారీ వాహనాలతో ప్రయాణించడం వల్ల భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఉన్న జాతీయ రహదారి అతి దారుణంగా గుంతల మైమయ్యి ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఈ జాతీయ రహదారిని పునర్మానం చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇసుకసురుల అత్యాశకు 120 కిలోమీటర్ల జాతీయ రహదారి ధ్వంసం.

నియంత్రణ లేకుండా సాగుతున్న అక్రమ ఇసుకను భారీ వాహనాల రాకపోకలతో భద్రాచలం నుండి వెంకటాపురం వరకు120 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, ప్రతిరోజు ఇసుక లారీలు అదికలోడుతో ప్రయాణించడం వల్ల రోడ్డు అతి దారుణంగా గుంతల మయం అయ్యి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాదారులు చిన్న చిన్న ప్రయాణాలకు గంటలు తరబడి ప్రయాణం చేస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. ఇసకాసురులు వాళ్ళ లాభాల వల్ల రోడ్లు ధ్వంసం అవటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని జాతీయ రహదారి ధ్వంసం అవ్వడంతో గడిచిన ఈ రెండేళ్లలో అనేక ప్రమాదాలు జరిగి అత్యవసర వైద్య సేవలు కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాక అగ్ని ప్రమాదాలకు గురైనప్పుడు ఫైర్ ఇంజన్స్ అది కష్టం మీద వెళ్లేసరికి జరగవలసిన నష్టం జరిగిపోతుందని దానివలన ప్రజలు చాలా నష్టపోతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఉన్న జాతీయ రహదారిని పునర్మాణం చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

ఈనెల 29న సిపిఎం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర.
అధిక లోడుతో ఇసుక భారీ వాహనాలు ప్రయాణించడం వలన భద్రాచలం నుండి వెంకటాపురం వరకు తీవ్రంగా ధ్వంసమైన రహదారి ని పునర్మాణ పనులు చేపట్టాలని ఈనెల 29 న సిపిఎం ఆధ్వర్యంలో లక్ష్మీ నగరం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు మహాపాదయాత్ర ప్రారంభించనున్నారని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే సిపిఎం పార్టీ యొక్క ఉద్దేశం అని ఈ మహా పాదయాత్రలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పాత్రికేయుల సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు కోరారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ లోనీ జ్యోతిక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల కోస సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా జెడ్ పి సీఈవో నరేందర్ రామగుండం అంతర్గాం పాలకుర్తి మండల పరిధిలోని ఎన్నికల సిబ్బందికి శిక్షణ జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు మల్లేశం ఏకాంబరం విమల తో పాటు అంతర్గాం ఎంపీడీవో మదన్మోహన్ పాల్గొన్నారు మాస్టర్ ట్రైనర్లు అంజన్ కుమార్ జక్కం శ్రీనివాసు ఎన్నికల అధికారుల విధులు నిబంధనలు తదితర విషయాలపై శిక్షణ ఇచ్చారు.

## కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ముస్లిం మైనారిటీ లకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మహిళలు ఆర్థికంగా ముందుండాలని ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి టైలరింగ్ షాపులు ఏర్పాటు చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కుట్టుమిషన్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏం సిపిఐయు, ఏఐసిటియుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.




మహబూబాబాద్ /కేసముద్రం/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్ :-ఉప్పరపల్లి గ్రామంలో ఎం సిపిఐ యు, ఏఐసీటియుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కనీస నిర్వాహన ఖర్చులు కేటాయించకపోవడం మూలంగా లక్షలాది రూపాయల విలువగల పారిశుధ్యనికి ఉపయోగించేటువంటి ట్రాక్టర్లు నిరుపయోగంగా ఉంటున్నాయని అవి మూల పడుతున్నాయని ప్రభుత్వం నిధుల కేటాయింపులు చేయకుండా కాలం వెల్లదిస్తుందని ఈ విధానం మూలంగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడాలని ఇప్పటికైనా నిర్వహణ నిమిత్తం నిధులు కేటాయించాలని ఆయన అన్నారు.ప్రభుత్వం కనుక నిధులు వెచ్చించనిచో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన తెలియజేశారు.ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: కే మల్లేష్,కే అశోక్,ఏ వీరన్న, కే మల్లయ్య,ఆర్ యోగేశ్వర్, యాకన్న,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలో భద్రాచలం ధర్మ యుద్ధం మహసభను జయప్రదం చేయండి .

ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ పిలుపు .

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 26 /అక్షరం న్యూస్ : ఎస్ టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని అశ్వారావుపేట మండలం , సుద్దగోతుల గుడెం నడిమిరెడ్డిగుడెం , తిరుమలకుంట , గోగులపూడి , రెడ్డిగూడెం , బండారుగుంపు గ్రామంలో చలో భద్రాచలం ధర్మ యుద్ధం మహసభ
వాపోస్టర్ ను ఆవిష్కరించారు . ఎస్ టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని 28 తారీఖున భద్రాచలంలో 9 ఆదివాసి తెగల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో జరిగే ధర్మయుద్ధ సభను అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయలని ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ పిలుపు ఇచ్చారు .

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 130వ జయంతి.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్ :-**
మున్సిపాలిటీ లోని చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసిన అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మడమ తిప్పని పోరాట యోధురాలు ముత్యాల ఐలమ్మ అని అన్నారు.వరంగల్ జిల్లా పాలకుర్తిలో పేద కుటుంబంలో ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26న జన్మించింది కులవృత్తినే జీవన ధారంగా చేసుకొని జీవిస్తున్న కాలంలో విష్ణూర్ దేశముఖ్, రజాకార్ల అరాచకాలు పెట్రేగి పోతున్న కాలంలో కులాల వారిని ఏకం చేసి దేశముఖ్, రజాకార్ల గుండాలకు ఎదురు తిరిగిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. అంతేకాకుండా ఐలమ్మ భూ పోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు ఆ తర్వాత సాయుధ పోరాటం విజయవంతమై 10 లక్షల ఎకరాల భూ పంపకం కూడా జరిగింది. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి. ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఏకమౌవలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బాల యాకూబ్ రెడ్డి, వేల్పుగొండ సావిత్ర,జల్లే జయరాజు,నీరుటీ జలంధర్, సోమారపు ఎల్లయ్య, ముద్రకొల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యశోధక్ సమాజ్ 152వ అవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.

**కొట్టం అంజయ్య**
**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి**




**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్ :-**
సత్యశోధక్ సమాజ్ 152వ అవిర్భావ దినోత్సవాన్ని సిపిఐ(ఎంఎల్)
న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నాయకులు,పూలమాలవేసి కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు పానుగంటి సుధాకర్ అధ్యక్షతన కొట్టం అంజయ్య పాల్గొని మాట్లాడుతూ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు. వారు కుల వివక్షత,లింగ అసమానతల నిర్మూలన కోసం చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తుందని స్వాతంత్ర్యం వచ్చిదని 79 సంవత్సరాల అధికార మార్పిడి అనంతరము భారత సమాజంలో కుల వివక్షత, పరువు హత్యలు,సామాజిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. సమానత్వం,న్యాయం కోసం కమ్యూనిస్టు విప్లవ పార్టీల ద్వారానే నిజమైన మార్పు సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు.జ్యోతిరావు - సావిత్రిబాయి ఆదర్శాలను అనుసరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడతామని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కే సముద్రం పట్టణ కార్యదర్శి బండి రాజు,ఎన్నమల ప్రవీణ్, అంగోత్ నరేష్,యాకయ్య, రాధమ్మ, నీలమ్మ,సమ్మయ్య రమేష్ పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 26 /అక్షరం న్యూస్ : పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు సొంతింటి కల నెరవేరిన సందర్భంగా లబ్ధిదారులు అధికారపు వెంకటలక్ష్మి, అధికారపు ఫణి కుమారి గార్లు ఇంటి నిర్మాణం పూర్తి అయి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించుకోవడం జరిగింది.సొంతింటి కల నెరవేరిన సందర్భంగా చాలా ఆనందం వ్యక్తం చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్కకి, రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కు ధన్యవాదాలు తెలిపారు

## ఎన్టిపిసి క్రషర్ నగర్ లో విద్యుత్ షాక్ తగిలి ముగ్గురి కి తీవ్ర గాయాలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
ఎన్ టి పి సి క్రషర్ నగర్ కాలనీకి మహిళ ఇంటి కోసం అక్రమంగా కరెంటు పోల్ పై నుండి విద్యుత్ తీగలను తగిలిస్తుండగా ప్రమాదవశాస్తూ ముగ్గురు బాలులపై పడి తీవ్రంగా గాయాలయ్యాయి, ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం క్రషర్ నగర్ కాలనీలో జరగగా విద్యుత్ షాక్ ప్రమాదంలో గాయపడ్డ సద్దన శివకుమార్, సద్దన గణేష్, కోరి నరేష్ లను వెంటనే గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించగా శివకుమార్ నరేష్ ల కు తీవ్రంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు, క్రష నగర్ కాలానికి చెందిన మహిళ తన ఇంటి వద్ద గల కరెంటు పోల్ నుండి విద్యుత్ వైర్లు వేయడం కోసం ఇంటి సమీపంలో గల సద్దన శివకుమార్ సద్దన గణేష్ కోరి నరేష్ లను తీసుకువెళ్ళింది, కరెంటు పోల్ పైకి ఎక్కి శివకుమార్ వైర్లు వేస్తుండగా ప్రమాదవశాస్తూ విద్యుత్ సరఫరాజరిగే తీగలకు తగలడంతో శివకుమార్ విద్యుత్ షాక్ తో కిందపడిపోయాడు కరెంటు తీగలు వద్దనే ఉన్న గణేష్ నరేష్లకు తగలడంతో వారికి కూడా తీవ్ర గాయాలయ్యాయి వీరిని వెంటనే స్థానికులు గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)**

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు, కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయకుమార్, కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు నిత్యం తమ వాహనాల కండీషన్ ను తనిఖీ చేసుకోవాలి



పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న వాహనాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ వాహనాల డ్రైవర్లకు పలు సూచనలను చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే క్రమంలో వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు మంచిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయాల్లో పాటించే నియమ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని తెలిపారు.అకస్మాత్తుగా వాహనం ఆగిపోయినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అట్టి ఆటంకాలను నివృత్తి చేసుకోగలిగేలా కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో, నిబద్ధతతో పని చేసే వారికి పోలీస్ శాఖలో మంచి పేరు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ మోటారు వాహనాల అధికారి సుధాకర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు

ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే తెల్లం

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)**





శ్రీ దేవి శరన్నవత్రుల సందర్భంగా భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఆర్ఐ బుద్ధ నరసింహారావు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం 11:30 నుండి ప్రారంభమైన ముగ్గుల పోటీలకు భద్రాచలంలో వివిధ ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతి బి రాజేశ్వరి, రెండవ బహుమతి బి వాణి, మూడో బహుమతి ప్రియ, నాలుగో బహుమతి వశం హరిప్రియ, ఐదవ బహుమతి హానిష గెలుపొందారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని , అమ్మ వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందించిన దాత తూరుబాక సమ్మక్క సారక్క దేవుడమ్మకి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, సాయి కౌశిక్, గణేష్, వినీత్, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,కైక, కుమారి,అనిత, ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, మహేష్, సంతోష్, హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు

# లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం

**అక్టోబర్ 18 లోపు మద్యం షాపుల వేలంలో**

**పాల్గొనుటకుదరఖాస్తులు సమర్పించాలి**

**ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల**

**నాన్ రీఫండబుల్ ఫీజు**

**ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి**

**ఖమ్మం సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)**

నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-27 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి / చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు. దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ లో సమర్పించాలని ఆయన తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ లో అక్టోబర్ 23న ఉదయం 11.00 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందని
ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆరవ రోజు ఘనంగా బతుకమ్మ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)**

దసరా సంబరాల్లో భాగంగా ఆరవ రోజు 'అలిగిన బతుకమ్మ' వేడుకలను ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పరిషత్, జిల్లా సహకార శాఖ మరియు ఏడి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం పూలతో, రంగవల్లులతో కళకళలాడింది. సాంప్రదాయ వాతావరణంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మలను అలంకరించి సమిష్టిగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి హాజరై బతుకమ్మల చుట్టూ తిరుగుతూ మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందంగా ఆడిపాడారు. పండుగ సందర్భంగా మహిళా శక్తి, తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతిక ఐక్యత ప్రతిబింబించేలా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక. పూలతో సృష్టించిన ఈ సాంప్రదాయ బతుకమ్మ మన సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తోంది. ఉద్యోగిణులు, సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను ఘనంగా జరుపుకోవడం అభినందనీయం అని అన్నారు. జడ్పీ సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగలో సాంస్కృతిక, సామాజిక ఐక్యత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ తరహా వేడుకలు ఉద్యోగులు, అధికారులు మధ్య అనుబంధాన్ని పెంచుతాయి. పూలతో చేసిన ఈ బతుకమ్మలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు ఉన్న ప్రాధాన్యత కూడా మనకు గుర్తు చేస్తుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మలతో పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. ఈ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, డిసిఓ రుక్మిణి, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)**

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఆరో రోజు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో మార్కెటింగ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అలిగిన బతుకమ్మ వేడుకలలో మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు కుంకమలతో పూజలు చేశారు. బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో ఎమ్మెల్యే సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు, వైరా మార్కెట్ కార్యదర్శి మొహసీన్ సుల్తానా, మార్కెటింగ్ శాఖ సిబ్బంది రామకృష్ణ, సాదిక్, యశోద, పద్మ, శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లికనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకుని రావాలి
### పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
### పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్–26 అక్షరం న్యూస్**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 2025–26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని, అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారు.

మార్కెట్‌లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.8110/– ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ , రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకోవాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లీంక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు.

రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు

పత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే కప్పాస్ కిసాన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే పత్తి అమ్ముకొని కి చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ –26 అక్షరం న్యూస్**

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి

### .. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ –26 అక్షరం న్యూస్**



జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్లబ్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆదివాసీ ధర్మ యుద్ధం బహిరంగ సభను జయప్రదం చేయండి

### జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్/**

మండలంలోని 26 పంచాయితీలు అన్ని గ్రామాలను చర్ల జేఏసీ నాయకులు పర్యటించి లంబాడీల వల్ల ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు తాటి రామకృష్ణ మాట్లాడుతూ 1950 సంవత్సరంలో లేని లంబాడీలు చట్టబద్ధత లేకుండా ఎస్టీ రిజర్వేషన్ ఫలితాలు పొందుతూ అసలైన ఆదివాసులని మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. లంబాడీలు ఏజెన్సీ ఫలాలు పొందుతున్నారని 1976 దొడ్డి దారిన వచ్చిన లంబాడీల తరిమికొట్టే బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసి తీసుకొని ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈరోజు లంబాడీలు మేము 50 లక్షలు ఉన్నాం అన్న జనాభా 1976 సంవత్సరం ముందు ఎంతమంది ఉన్నారనేది యావత్ తెలంగాణ తెలుసుకోవాల్సింది ఉంది. ఆదివాసి రిజర్వేషన్లు ఉద్యోగాలు ఏజెన్సీ ఫలాలు పొందుతూ మా ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని అలా చేసే లంబాడిలను తరమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ చర్ల జేఏసీ వైస్ చైర్మన్ వాసం ముసలయ్య ఆదివాసీ విద్యార్థి సంఘం జేఏసీ కో కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర చర్ల జేఏసీ కోశాధికారి పూనెం వరప్రసాద్ బెండబోయిన మురళీకృష్ణ పున్నం రామకృష్ణ కోరం సూర్యనారాయణ శ్యామల రామారావు తుర్రం వీరభద్రం బందా స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల పురోగతియే మా ధ్యేయం

### ప్రిన్సిపాల్ ఎన్ నరేంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్/**

ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ కృష్ణ చైతన్య ఆదేశాలతో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రిన్సిపాల్ నరేంద్ర అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ మీటింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు లెక్చరర్స్ కు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతోనే ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చాలా ఘన చరిత్ర ఉంది. ఇటువంటి కళాశాల యందు పనిచేయడం చాలా గర్వకారణమని ఆయన అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్ ఇరవై మూపై సంవత్సరముల అనుభవం గలవారు. వారందరూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కళాశాలలోనే చదువుకొని ఇక్కడే అధ్యాపకులుగా పనిచేస్తూ కార్పొరేట్ కాలేజీలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సుమారు 50 సంవత్సరముల చరిత్ర కలిగి ఎందరో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతమైన స్థాయిలో ఉంచినటువంటి మారుమూల జూనియర్ కళాశాల యందు పనిచేయడం గర్వంగా ఉందన్నారు. అంతటి చరిత్ర కలిగిన కాలేజీ యందు మీ పిల్లలను చేర్చి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కమిషనర్ ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లేనటువంటి సౌకర్యాలు మన కాలేజీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధునాతన సౌకర్యాలతో కంప్యూటర్స్ ల్యాబ్ లైబ్రేరియన్ వంటి వాటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్పొరేట్ కాలేజీలకు భిన్నంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు గత సంవత్సరం అత్యధిక రిజల్ట్ ను సాధించడం జరిగిందన్నారు. చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఎందరో ఉన్నారు. అటువంటి ఘనకీర్తి కలిగిన చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు తమ పిల్లలను చేర్పించాలని ఆయన అన్నారు. ఇకనుంచి ప్రతి నెల పేరెంట్స్ కమిటీ మీటింగ్ ను నిర్వహించి కళాశాల పురోగతికి తమ వంతు తోడ్పాటు మరియు సూచనలు సలహాలతో కళాశాల పురోభివృద్ధికి తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేస్తామని ప్రిన్సిపాల్ నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో కారం కృష్ణమోహన్ అమృత రావు శెట్టి ప్రసాదు కృష్ణ సమ్మయ్య వెంకన్న భద్రం కొండలరావు గంగరాజు మరియు కార్యనిర్వహణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బసంత్ నగర్ పిహెచ్ సిలో బతుకమ్మ సంబరాలు



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబరు 26 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా వసంత నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చుకొని వచ్చి ఆటలు వాడుతూ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతికగా నిలిచే బతుకమ్మ వేడుకలను వైద్య సిబ్బంది అందరూ కలిసి వైభవంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సరళి డాక్టర్ హరిత భవాని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవం

### – మహిళా చైతన్యానికి ప్రత్యేకంగా నిలిచిన చాకలి ఐలమ్మ



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని తిలక్ నగర్ లో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ, విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకోవడం జరిగినది. అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ వీరవనిత సాయిధ పోరాట కాలంలో తన హక్కుల సాధన కోసం నిజం నవాబును వ్యతిరేకించడం జరిగినది మహిళ చైతన్యానికి ప్రత్యేకంగా నిలిచిన చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి ఉత్సాహం ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దమనిషి బొడ్డుపల్లి రామ్మూర్తి, గౌరవ అధ్యక్షులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి నవీన్, కుమారస్వామి, బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, పవనూరి లక్ష్మణ్, ఎలా పోతారం మొగిలి, ముక్కెర రాజసం, బొడ్డుపల్లి సంపత్, దొడ్డిపల్లి కొమరయ్య, ముత్తునూరి మల్లికార్జున్, కనకయ్య, మాజీ కౌన్సిలర్లు, భూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమన్, బిమోజు సురేందర్, తదితరులు పాల్గొన్నారు

# రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.,



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ , అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ....పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టిపిసి రజక సేవా సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి పట్టణ రజక సేవా సంఘం అధ్యక్షులు పూసల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి మల్లేష్ భరత్ గౌడ్, హిందూ యువ వాహిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైతరి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రజక కుల బంధువులు మొండయ్య గంగాధర్ రాజేశం శ్రీనివాస్ కరుణాకర్, ఐలయ్య, సత్తయ్య, రాజయ్య, నరసయ్య, లక్ష్మణ్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి కి ప్రతీక బతుకమ్మ వేడుక

## ఖని మున్సిఫ్ మేజిస్ట్రేట్ లు సచిన్ రెడ్డి,స్వారీక



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుక అని గోదావరిఖని మున్సిఫ్ మేజిస్ట్రేట్ లు నల్లాల వెంకట సచిన్ రెడ్డి,రామగిరి స్వారీక అన్నారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గురువారం రాత్రి అదనపు జిల్లా న్యాయస్థానం ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వారు ముఖ్య అతిథు లు గా హాజరై బతుకమ్మ వేడుకల ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచం లో ఎక్కడ లేని విధం గా పువ్వులనే దేవతలుగా భావించి ,పూజించే మహత్తర వేడుక బతుకమ్మ అని అన్నారు.అనంతరం మహిళా న్యాయవాదులు సిబ్బంది తో కలిసి న్యాయమూర్తి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తౌటం సతీష్,సంజయ్ కుమార్ ,నాయకులు భారతి చౌహాన్,శోభ ,సబా తబస్సుమ్,గోపాల్ రెడ్డి ,ముచ్చకుర్తి కుమార్,పంగ శంకర్ ,రాగం శ్రీధర్ ,పులిపాక రాజ్ కుమార్,ఉమర్,తో న్యాయవాదులు పాల్గొన్నారు.

# కన్న కొడుకులను చంపిన కసాయి తల్లి

## ఇద్దరి కొడుకులను చంపిన తల్లి అరెస్ట్ –వివరాలు వెల్లడించిన సీఐ సర్వయ్యు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష 25 తన భర్త ఉపేందర్ తనని పట్టించుకోవడంలేదని ఇతరులతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాని అనుమానిస్తూ తన ముగ్గురు పిల్లలను తన దగ్గరకి రాకుండా తన అత్తమామల వద్దనే ఉంచ్చుతున్నాడని బావించి తను ఆత్మహత్య చేస్కోవాలని నిర్ణెంచుకొని తను చనిపోతే తన పిల్లలు ఆగం అవుతారని తన పిల్లలను చంపి తర్వాత తను చనిపోదామని నిర్ధారించుకొని అందులో బాగంగా ముదవ సంతానంగా జన్మించిన కొడుకు నిహాల్ 2 ను 2025 జనవరి 15వ తేదీన నీటి సంపులో పడేసి చంపినానని,సెప్టెంబర్ 24 రోజున ఇంట్లో ఎవరు లేనిది చూసి తన పెద్ద కొడుకు మనీష్ కుమార్ 5 నైలాన్ దారం (నాడ) మనీష్ యొక్క మెడకు చుట్టి అతనికి ఊపిరి ఆడకుండా చేసి చంపినానని, ఇట్టి కేసులో అనుమానాస్పద మృతిగా కేసముద్రం ఎస్సై జి.మురళీధర్ రాజ్ కేసు నమోదు చేసి,తనను విచారించగా తానూ చేసిన నేరాన్నీ ఒప్పుకోగా ఆమెను రీమండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడం జరిగిందని సీఐ పి సర్వయ్య తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు పొందడం కోసం

# పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. లోక కళ్యాణ్ మేళా లో భాగంగా శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు డిజిటల్ లావా దేవీల నిమిత్తం పోస్ట్ ఆఫీస్ క్యూ ఆర్ కోడ్ స్కానర్ లను ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతా లావా దేవీలతో క్యాష్ బ్యాక్ ప్రయోజనాలను కూడా వీధి వ్యాపారులు పొందవచ్చని అన్నారు. పి ఎం విశ్వ కర్మ, పి ఎం స్వనిధి , పి ఎం జె బి వై తదితర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందడానికి పోస్ట్ ఆఫీస్ ఖాతా ఉపయోగపడుతుందని అన్నారు. పోస్టల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతా తో దేశం లోని ఏ పోస్ట్ ఆఫీస్ కు వెళ్లయినా వేలిముద్ర ఆదారంగా డబ్బులు డ్రా చేసుకోవచ్చని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓ టి పి లు ఇతరులకు షేర్ చేయవద్దని , ఎ పి కె లింక్ ఫైల్స్ తెరవ కూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , సి ఓ లు శ్వేత , ఊర్మిళ , శమంత , ప్రియ దర్శిని , పోస్టల్ అధికారి భావన పలువురు వీధి వ్యాపారులు పాల్గొన్నారు.



. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం సంజయ్ గాంధీ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పరిశుభ్రం చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ విజన్ తో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే సంస్కృతి , క్రమ శిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ , వార్డు అధికారి సాయి , ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణాకర్ , మహేందర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

**ఇంటింటికి తాగు నీరు అందించడమే లక్ష్యం. పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు. రూ.1 కోటి 3 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం.**

**రూ.1కోటి 80 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబరు 26 అక్షరం న్యూస్**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ, దసరా పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు.

దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండుగల సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**ఇంటింటికి తాగు నీరు అందించడమే లక్ష్యం.**

పట్టణాల్లో ఇంటింటికి నల్లాల ద్వారా సురక్షిత తాగునీటిని అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణం చందపల్లిలో అమృత్ 2.0 పథకం ద్వారా రూ. 1 కోటి 3 లక్షల రూపాయల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

**పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి.**

పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా పెద్దపల్లి కోర్టు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రూ. 1 కోటి 80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో మౌళిక వసతుల కల్పనలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో రహదా రుల విస్తరణ, సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు, డివైడర్స్ నిర్మాణ పనులు పూర్తయితే పెద్దపల్లి పట్టణం నగరాన్ని తలపించేలా సుందరంగా మారుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే పెద్దపల్లి పట్టణం కంచర బావి వద్ద తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు.



# బతుకమ్మ వేడుకల్లో మితిమీరిన డీజే శబ్దం నివారణకు చర్యలు తీసుకోండి..!

**– అడిషనల్ డీసీపీ(అడ్మిన్), ఏ సీపీలను కలిసిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఉత్సాహంగా జరుపుకుంటున్న ఈ సమయంలో, మితిమీరిన డీజే శబ్దాలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నాయని శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ తోపాటు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ను వేర్వేరుగా కలిసి వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల బతుకమ్మ ఆడుతున్న ఇద్దరు మహిళలు, మితిమీరిన డీజే సౌండ్ వలన గుండెపోటుతో మృతి చెందిన విషాద ఘటనను గుర్తుచేస్తూ, ఇలాంటి సంఘటనలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కూడా చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. గోదావరిఖనిలోని వన్ టౌన్, టూ టౌన్, ఎన్టీపీసీ, రామగుండం పోలీస్ స్టేషన్ల పరిధిలో 90 డెసిబల్స్ కు మించి శబ్ద కాలుష్యాన్ని వ్యాపింపజేస్తున్నారని ఆరోపించారు. మితిమీరిన డీజే సౌండ్ తో వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులతోపాటు గుండె సమస్యలు ఉన్నవారికి తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. వెంటనే డీజే సౌండ్ వినియోగించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరగా,



స్పందించిన పోలీస్ అధికారులు, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని స్టేషన్లను అప్రమత్తం చేయనున్నట్టు తెలిపారు. సమాజ హితం కోసం వినతి పత్రాలను సమర్పించడానికి వచ్చిన స్వచంద సేవా సమితి మహిళలను పోలీస్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత , బిల్ల శ్రీదేవి, కే.రమాదేవి, కే.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ నాడు గ్రామ పంచాయతీ కార్మికులు పస్తులుండలా

## పెండింగ్ వేతనాలు గ్రీన్ చానల్ ద్వారా విడుదల చేయాలి -సిఐటియు సీపెల్లి రవీందర్ జిల్లా అధ్యక్షులు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టరుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్ ఎండి ఖాజా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అతి ముఖ్యమైన దసర పండుగ రోజున గ్రామ పంచాయితీ సిబ్బందిని పస్తులుంచకుండా గత 3 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ సిబ్బంది వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ పని విధానం వలన ప్రమాదాలు జరిగి మరణిస్తున్న కార్మికులకు రూ.20 లక్షల నష్ట పరిహారం ప్రకటించాలని జీఓ నెం. 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో 12,796 గ్రామ పంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు కార్మికులు పని చేస్తున్నారని 2018 సంవత్సరంలో గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల పోరాట ఫలితంగా 2019 అక్టోబర్లో గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500 లుకు పెంచింది వేతనాలు పెంచుతూనే మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశ పెట్టిందని ఈ విధానం అమల్లోకి వచ్చిన నాటినుండి నేటి వరకు అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారు మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా నష్ట పరిహారం చెల్లించడం లేదనీ అన్నారు దీంతో ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కు లేక రోడ్డున పడుతున్న పరిస్థితి ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికి అతి ముఖ్యమైన పండుగగా దసర పండుగను జరుపుకుంటారు రాష్ట్ర ప్రభుత్వం 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలకు పిలుపునిచ్చింది దసర ఉత్సవాలు ప్రారంభమైనాయి ఇలాంటి వాతవరణంలో పంచాయతి కార్మికుల కుటుంబాలు ప్రజలందరితో కలసి పండుగ ఉత్సవాలలో పాల్గోనే పరిస్థితి కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం గత 3 నెలలుగా పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదు ఫలితంగా దసర పండుగ సందర్భంగా పంచాయతి సిబ్బంది పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు ఏ పండుగ వచ్చిన పస్తులే వేతనాలు నెలల తరబడి చెల్లించక పోవడంతో కుటుంబ పోషణ భారమై అప్పులు చేసి అవి తీర్చలేక మరో అప్పు దొరకకా ఆత్మహత్యలు చేసుకునే దయనీయమైన స్థితి ఏర్పడింది. పంచాయతీ కార్మికుల అనేక ఆందోళన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పందించి పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపులలో జరుగుతున్న సమస్యకు శావ్వతమైన పరిష్కారం చూపుతామని ప్రభుత్వ ఉద్యోగుల వలే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించారు. 9 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. 6 నెలల క్రితం కార్మికుల వ్యక్తిగత సమాచారాన్ని ప్రభుత్వం తీసుకొని కార్మికుల బ్యాంక్ అకౌంట్లలో వేతనాలు జమచేస్తామన్నారు. కార్మికులు తమ అకౌంట్లలో వేతనాలు వేయాలని కోరుతున్నప్పటికి ఈ అంశాన్ని ప్రభుత్వం దాటవేస్తున్నదనీ అన్నారు.కావున పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సేవలను గుర్తించాలని, పంచాయితీ సిబ్బంది 3 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, దసర పండుగ సందర్భంగా సిబ్బందికి బట్టలు, సబ్బులు, నూనెలు ఇతర సేఫ్టీ పరికరాలను అందించాలని, ప్రమాదాలలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు జిల్లా నాయకుడు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, పైడిపల్లి నాగయ్య సహాయ కార్యదర్శిలు నాగేశ్వర్ కమిటీ సభ్యులు కవంపల్లి దేవేందర్, భీమయ్య ప్రేమ్ కుమార్ భాస్కర్ శంకర్ అప్సర్ మల్లేష్ రాజేష్ అశోక్ కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు




# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చాకలి ఐలమ్మ

**- జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య - ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్:**



తెలంగాణ బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత నవాబుల దొరల కు ఎదురు పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగలి సాంబయ్య అన్నారు. శుక్రవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకను ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనవాబుల దొరల, దేశముకఖుల, జాగీర్దారుల నిర్బంధపు రోజులలో బలహీనవర్గాలు కుల వృత్తి పనులు చేసుకుంటూ బతుకుతున్న రోజుల్లో దొరల ఇండ్లలో ఎట్టి చాకిరీ చేస్తూ వారి కాళ్ళ కింద పడి ఉండాల్సిన సందర్భాన్ని చూసి మనము కులవృత్తినే కాకుండా వ్యవసాయం చేసుకుంటూ ముందుకు రావాలని ఆర్థికంగా ఎదగాలని ఆ రోజులలో సుమారు 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసి మంచి పంట పండించిన తరుణంలో విసునూరు దేశముఖు రామచంద్రారెడ్డి చాకలి ఐలమ్మ పండించిన పంట దోచుకుపోదామని పంట మీదికి వస్తే వారందరినీ చాకలి ఐలమ్మ ఒంటి చేత్తో కారంపొడి రోకలిబండలతో అందరిని తరిమింది దీనిపై ఐలమ్మ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసినప్పటికీ ఐలమ్మ జంకకుండా కమ్యూనిస్టు పార్టీలో చేరి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహిస్తూ మొత్తం దొరలందరిని తరిమి కొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు.చాకలి ఐలమ్మ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న తెలంగాణ బిడ్డలు ఆమె స్ఫూర్తితో రాబోయే రోజు లోపల వారి ఆశయాలకు అనుగుణంగా ముందు కదలాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలను మరియు రజక కుల బాంధవులందరినీ కోరుతున్నాం అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్బండ్ పై పెట్టాలని మరియు జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని పెద్దపెల్లి జిల్లా రజక సంఘం తరపున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రామగిరి మండలం రజక సంఘం అధ్యక్షులు ధర్మల రాజయ్య, పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి రాయమల్లు, సెంటినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షులు పున్నం సమ్మయ్య, సంఘం పెద్ద మనుషులు చెలికట్ల మల్లేష్, కొల్లూరి రాములు, ధర్మల శ్రీనివాస్, రాజు, సదానందం రవి మాదాసి కనకయ్య, జాలిగాపు ప్రదీప్ , మిట్టపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు..

# చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

## నడిమింటి శ్రీనివాస్ నేషనల్ ధోబి రిజర్వేషన్ జాతీయ కన్వీనర్

**జడ్చర్ల సెప్టెంబర్ 26:**




చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగినది, కార్యక్రమానికి నడిమింటి శ్రీనివాస్ నేషనల్ ధోబి రిజర్వేషన్ సన్ జాతీయ కన్వీనర్, స్థానిక 10వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు పకీరక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జాంగిర్ పాషా, స్థానిక పట్టణ కమిటీ అధ్యక్షుడు శివకుమార్, స్థానిక రజక సంఘం నాయకులు కొట్టాడని నర్సింలు, లక్ష్మయ్య కోటకాడ కృష్ణయ్య, నడిమింటి గోపాల్, శేఖర్, బోనం శ్రీను, అమిస్తాపూర్ రాజు, గోపాల్, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగినది. నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బడుగు బలహీన వర్గాలకు భూమికోసం, భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన మహా యోధురాలు రాష్ట్ర ప్రభుత్వం జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం సంతోషం, ఐలమ్మ స్ఫూర్తిని ప్రజల్లో నింపే విధంగా చైతన్యం రావాలని కోరుచున్నాము, ట్యాంకుబండు పైన ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఐలమ్మ సొంత జిల్లా జనగామ కు ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని, ప్రభుత్వం రజకులను ఆర్థిక సామాజిక రాజకీయంగా వారికి తోడ్పాటు అందించాలని, యావత్తు తెలంగాణ ప్రజలు ఘనంగా ఐలమ్మ జయంతిని నిర్వహించుకోవడం జరిగినది. జహంగీర్ పాష మాట్లాడుతూ ఐల్లమ్మ ఆశయాన్ని ప్రజల్లో సుపుర్తిదాకంగా నిలవాలని బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐలమ్మని కౌన్సిలర్ రాజు మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలపడం జరిగినది జయంతి కార్యక్రమాలోపాల్గొన్న స్థానిక రజక సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలుపడం జరిగినది.

# వర్షంతో నీట మునిగిన ఓసీపి-2 మైనింగ్ ఆఫీసులు

**- తక్షణమే చర్యలు చేపట్టాలి- ఐఎన్టీయూసీ ఆర్జి-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్:**



ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో గురువారం కాలువ తెగిపోవడంతో ఓసీపి-2 మైన్ మేనేజర్ ఆఫీస్,వెల్ఫేర్ సెక్షన్, క్యాంటీన్, మ్యాన్వే, సైట్ ఆఫీస్, సర్వే ఆఫీస్, ఎస్.ఎం.ఈ సెక్షన్ పూర్తిగా నీటమునిగాయి. ఆఫీసుల్లో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫైల్ లు , పరికరాలు, ఫర్నిచర్ కూడా దెబ్బతిన్నాయి.ఈ ఘటనపై ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రతిసారీ వర్షాల సమయంలో ఎస్ ఎం ఈ సెక్షన్, మ్యాన్ వే, సైట్ ఆఫీసు మునిగి పోతు ఉన్నాయి, ఇలాంటి సమస్యలు మళ్లీ జరగకుండ యాజమాన్యం తక్షణమే శాశ్వత చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఈ ఆఫీసులన్ని డౌన్ ఉన్నాయి కాబట్టి ఎత్తు లేపి నిర్మించాలి, బలమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. లేకపోతే భవిష్యత్తులో పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది తెలిపారు.అలాగే, ఉద్యోగుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. నీట మునిగిన ప్రదేశాలను, వాటి పరిస్థితులను పరిశీలించిన వారిలో కేంద్ర కార్యదర్శి వుయ్యాల కుమారస్వామి,పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్ తదితరులు ఉన్నారు.

# మంత్రిని సత్కరించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేతలు

**మంథని జనరల్ లో కాపు వెంకన్న ను ఏఎంసీ ఛైర్మెన్ గా నియామకం**

**ధన్యవాదములు తెలిపిన రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ్ రావు ఉపాధ్యక్షుడు ఎల్ రాజయ్య నేతలు**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్**



పెద్దపల్లి లో కాపు సంఘానికి స్థలం కేటాయింపుకు ఆదేశాలిచ్చిన ఐ టి ,పరిశ్రమలు మరియు శాసన సభావ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబును మున్నూరు కాపు సంఘము రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు ఉపాధ్యక్షుడు పెద్దపల్లి మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ఎల్ రాజయ్య ఘనంగా సత్కరించారు శాసనసభ కార్యాలయంలో మంత్రిని కలిసిన నేతలు శాలువా కప్పి ,పుష్ప గుచ్చము అందజేశారు.మంథని జనరల్ స్తానంలో కాపు బిడ్డ వెంకన్నను ఏఎంసీ ఛైర్మెన్ గా నియమించినందుకు ధన్యవాదములు తెలిపారు నాయకులు అనంతరం పెద్దపల్లి లో మున్నూరు కాపు సంఘ భవనం వసతి గృహానికి స్థలం కేటాయించాలని గత ప్రభుత్వం ఇచినట్టు తెలిపినా కార్యరూపం దాల్చలేదని మంత్రికి నాయకులు వినతిపత్రం అందజేశారు దీనిపై వెంటనే స్పందించిన శ్రీధర్ బాబు కలెక్టర్ కు ఫోన్ చేసి వెంటనే ప్రతి పాదనలు సిద్ధం చేసి సిసిఎల్ ఏ కు పంపించాలని ఆదేశించారు అవసరమైతే నిర్మాణాలకు నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు మంత్రి స్పందించిన తీరుకు మున్నూరు కాపు సంఘం నేతలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి కి ధన్యవాదములు తెలిపారు

# దుర్గామాత పూజలో పాల్గొన్న-జిఎంలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్:**

సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గని నందు దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం చండీ హెూమం, మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు సతీసమేతంగా పాల్గొని దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మేనేజర్ పెంచలయ్య తో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో బతుకమ్మ దసరా పండుగలపై సమీక్షా సమావేశం



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 26 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగలైన సద్దుల బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓ లు మరియు ఎంపీవో లతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ సోమవారం రోజున సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా నియోజకవర్గంలో పండగ ఘనంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగిందని అలాగే త్రాగు నీరు, విద్యుత్, పారిశుద్యం మరియు భద్రత వంటి సౌకర్యాలు అధికారులందరూ సమన్వయంతో కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపీడీఓ లు, ఎంపీవో లు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రోజంతా ఒడుదొడుకుల్లో సూచీలు.. 19,400 దిగువకు నిఫ్టీ




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అమెరికాతో పాటు దేశీయ ద్రవ్యోల్బణ గణాంకాలు, ఐటీ సంస్థల త్రైమాసిక ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఆఖర్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 19,400 మార్కు దిగువన ముగిసింది. ఐటీ, మెటల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం 65,759 వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా ఒడుదొడుకులకు లోనైంది. చివరికి 223.94 పాయింట్ల నష్టంతో 65,393.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 55.10 పాయిట్ల నష్టంతో 19,384.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.23గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగియగా.. ఐటీ, మెటల్, బ్యాంకింగ్ షేర్లు నష్టాలు చవిచూశాయి.

ఆన్‌లైన్ గేమింగ్‌పై 28 శాతం పన్ను విధించేందుకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో దేశీయ గేమింగ్ కంపెనీలైన డెల్టా కార్ప్, నజారా టెక్నాలజీస్ షేర్లపై ప్రభావం పడింది. డెల్టా కార్ప్ షేర్లు ఓ దశలో 28 శాతం క్షీణించగా.. చివరికి ఎన్ఎస్ఈలో 23.19 శాతం నష్టంతో రూ.189.50 వద్ద ముగిసింది. నజారా టెక్నాలజీస్ షేర్లు సైతం ఇంట్రాడేలో 7 శాతం మేర క్షీణించింది. చివరికి 2.55 శాతం నష్టంతో రూ.688.45 వద్ద ముగిసింది.

## ఆస్తి అమ్మితే వచ్చే లాభాలపై.. పన్ను ఆదా ఎలా?




సాధారణంగా ఆస్తుల కొనుగోళ్లు, అమ్మకాలు నిత్యం ఏదో ఒకచోట జరుగుతూనే ఉంటాయి. సాధారణంగా స్థలం, ఇల్లు లాంటి ఆస్తులను.. వాటి కొనుగోలు ధరకన్నా లాభానికి అమ్ముతుంటారు. ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం ప్రాపర్టీని అమ్మడం ద్వారా వచ్చే లాభాలు.. కాలవ్యవధిని బట్టి మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటాయి. మీరు ఒక ఆస్తిని విక్రయించినట్లయితే వచ్చే మూలధన లాభాలపై ఆదాయపన్ను శాఖ విధించే పన్ను భారీగానే ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం ఒక వ్యక్తి దీర్ఘకాలిక మూలధన లాభాల ద్వారా పన్నును ఆదా చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆస్తి అమ్మకంపై పన్నును ఎలా నివారించొచ్చు? ఎలా తగ్గించొచ్చు? అనేది ఇప్పుడు చూద్దాం..ఆస్తిని అమ్మడం ద్వారా వచ్చే లాభాన్ని మూలధన లాభం అంటారు. ఈ లాభాలను ఆస్తిని అట్టిపెట్టుకొనే (హెూల్టింగ్) సమయాన్ని బట్టి స్వల్పకాలిక మూలధన లాభాలు, దీర్ఘకాలిక మూలధన లాభాలుగా వర్గీకరిస్తారు. ఒక వ్యక్తి 24 నెలల కంటే తక్కువ సమయం ఆస్తిని కలిగి ఉండి, ఆ ఆస్తిని అమ్మితే వచ్చే లాభాలను కింద పరిగణిస్తారు. పన్ను శ్లాబ్ ఆధారంగా ఐటీ శాఖ పన్ను విధిస్తుంది. 24 నెలలకు పైగా ఆస్తిని కలిగి ఉండి, ఆ ఆస్తి అమ్మకంపై ఆర్జించిన లాభంపై 20% పన్ను చెల్లించాలి. అయితే, విషయంలో పన్ను చెల్లింపుదారుకు అనేక రాయితీలు వర్తిస్తాయి. ఆస్తి అమ్మకందారుడు ఆదాయపు పన్ను చట్టంలోని వివిధ సెక్షన్ల కిందపై మూలధన పన్ను మినహాయింపులను పొందొచ్చు.

### సెక్షన్ 54 మినహాయింపు

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ప్రకారం.. ఇల్లు/స్థలం విక్రయించగా వచ్చిన మూలధన లాభాలను మరో ఇల్లు/స్థలంపై పెట్టుబడి పెట్టడం ద్వారా ఒక వ్యక్తి లేదా %ఎఖఫీ% పన్ను మినహాయింపును క్లెయిం చేయొచ్చు. మినహాయింపును క్లెయిం చేయడానికి పాత ఇంటిని విక్రయించిన 2 సంవత్సరాల్లోపు కొత్త ఇంటిని కొనుగోలు చేయాలి. లేదా 3 సంవత్సరాల వ్యవధిలో కొత్త ఇంటిని నిర్మించాలి. భారత్‌లో కొనుగోలు చేసిన/ నిర్మించిన ఇంటికి సంబంధించి మాత్రమే ఈ మినహాయింపు లభిస్తుంది. అయితే, దీర్ఘకాలిక మూలధన లాభం రూ.2 కోట్ల లోపు ఉన్నట్లయితే, పన్ను చెల్లింపుదారుడు (పైన పేర్కొన్న కాలపరిమితి లోపు) రెండు ప్రాపర్టీలను కొనుగోలు చేయొచ్చు. అయితే, ఈ అవకాశం అతడికి జీవితకాలంలో ఒకసారి మాత్రమే ఉంటుంది. ఆస్తి నివాస యోగ్యంగా ఉండాలి. పరిధిలోకి రావాలి.

### కొత్త ఆస్తిపై లాక్-ఇన్ పీరియడ్


మీరు పాత ఆస్తిని విక్రయించిన తర్వాత కొత్త ఇంటిని కోనుగోలు చేయడం/ నిర్మించడంపై మినహాయింపును క్లెయిం చేసినట్లయితే.. మీరు ఆ ప్రాపర్టీని 3 సంవత్సరాల వరకు విక్రయించకూడదు. అంటే కొత్త ప్రాపర్టీ 3 సంవత్సరాల లాక్-ఇన్‌కు లోబడి ఉంటుంది. అలా కాకుండా 3 సంవత్సరాల్లోపు దాన్ని విక్రయిస్తే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54 ప్రకారం మీరు పొందిన పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని ఐటీ శాఖ ఉపసంహరించుకుంటుంది. అంతేగాక, కొత్త ఆస్తి అమ్మకంపై కూడా కింద పన్ను విధిస్తారు. ఆస్తిని విక్రయించిన అమ్మకందారుడు 6 నెలల్లోపు ఆ డబ్బును నిర్దిష్ట బాండ్లపై పెట్టుబడి పెట్టి సెక్షన్ 54 కింద మినహాయింపు పొందొచ్చు.

ప్రాపర్టీ అమ్మకంపై నుంచి మినహాయింపు పొందేందుకు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ బాండ్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బాండ్లు, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కొర్పొరేషన్ లిమిటెడ్ బాండ్లలో గరిష్ఠ మొత్తం రూ.50 లక్షల వరకు పెట్టుబడులు పెట్టొచ్చు. ఈ బాండ్లపై 5 ఏళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. ఏడాదికి 5.25% వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 54 ప్రకారం పన్ను మినహాయింపును పొందుతున్నవారు.. 5 సంవత్సరాల లోపు నగదుగా మార్చుకోవడానికి ఈ బాండ్లను ఉపసంహరిస్తే, మినహాయింపునకు లోబడి ఉన్న మూలధన లాభాలు పన్ను పరిధిలోకి వస్తాయి. నిర్దిష్ట కాలవ్యవధిలో పైన పేర్కొన్న పెట్టుబడులు పెట్టడం కొన్నిసార్లు సాధ్యం కాకపోవచ్చు. అటువంటి వారు ఇంటిని అమ్మగా వచ్చిన డబ్బును ఆ అసెస్‌మెంట్ సంవత్సరానికి పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లోని 'క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్ స్కీమ్'లో జమ చేయొచ్చు. ఆదాయపు పన్ను రిటర్న్‌లను ఫైల్ చేస్తున్నప్పుడు, ఉన్న మినహాయింపులను క్లెయిం చేయొచ్చు. అయితే, కాలవ్యవధి 2-3 ఏళ్లు మాత్రమే.

ఈ సమయం లోపు మరొక రెసిడెన్షియల్ ప్రాపర్టీలో లేదా అర్హత గల కంపెనీకి చెందిన ఈక్విటీ షేర్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటే అవసరం మేరకు డిపాజిట్ చేసిన మొత్తాన్ని ఉపయగించుకోవచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మీరు కాఫీ తాగినా పడుకుంటారా..? సైన్స్ చెప్పిన వింత నిజం తెలిస్తే అవాక్కే..



కాఫీ అంటే ఎవరికి ఇష్టం ఉండదు. ఉదయం కాఫీ తాగకపోతే కొందరికీ రోజే గడవదు. కాఫీ ఇచ్చే రిలాక్స్ అంతా ఇంతా కాదని చాలా మంది అంటుంటారు. మరి కాఫీ తాగిన తర్వాత కొంతమంది యాక్టివ్‌గా ఉంటే మరికొంతమంది నిద్రపోతారు.. అలా ఎందుకనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. మనం చాలామందికి రోజు మొదలవ్వాలంటే ఒక కప్పు వేడి వేడి కాఫీ కావాలి. కానీ కాఫీ తాగిన తర్వాత కొందరికి చాలా యాక్టివ్‌గా అనిపిస్తుంది. ఇంకొందరికి మాత్రం నిద్ర రావడం.. లేదా గుండె దడ వస్తుంది. ఎందుకిలా జరుగుతుంది..? దీనికి కారణం మన శరీర తత్వం ఒక్కటే కాదు మన జన్యువులు కూడా అని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల డాక్టర్ విశాఖ అనే ఈ ఆసక్తికరమైన విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. మన శరీరంలో %భ్రూ1ూ%2 అనే ఒక జీన్ ఉంటుంది. ఈ జీన్ మనం తాగిన కాఫీలోని కెఫిన్‌ను ఎంత వేగంగా అరిగించుకుంటుందో నిర్ణయిస్తుంది. ఈ జన్యువు రెండు రకాలుగా పనిచేస్తుంది: వేగంగా అరిగించుకునేవారు : ఈ రకం జీన్ ఉన్నవారు కాఫీని చాలా త్వరగా అరిగించుకుంటారు. మీరు కాఫీ తాగిన వెంటనే ఉత్సాహంగా అనిపిస్తుంది, కానీ ఆ ప్రభావం ఎక్కువసేపు ఉండదు. త్వరగా మళ్ళీ అలసిపోవచ్చు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయి. నెమ్మదిగా అరిగించుకునేవారు: ఈ రకం జీన్ ఉన్నవారికి కెఫిన్ ప్రభావం ఎక్కువసేపు ఉంటుంది. కాఫీ తాగితే గంటల తరబడి చురుకుగా ఉంటారు. అయితే గుండె దడ, ఆందోళన, రాత్రి నిద్ర పట్టకపోవడం లాంటి ఇబ్బందులు రావచ్చు. డాక్టర్ విశాఖ చెప్పినట్లు, "కొంతమంది ఎన్ని కప్పులు కాఫీ తాగినా వెంటనే నిద్రపోగలరు. మరికొందరికి ఒక కప్పు తాగినా నిద్ర రాదు. ఈ తేడా మన జీన్స్‌లో ఉంది." మీ శరీరం కాఫీకి ఎలా స్పందిస్తుందో తెలుసుకుని, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. తక్కువగా తాగండి: కాఫీ ఎక్కువగా తాగకుండా చూసుకోండి. పడుకునే ముందు వద్దు: పడుకోవడానికి కనీసం 12 గంటల ముందు కాఫీ తాగడం మానేయండి. నీరు ఎక్కువగా తాగండి: కాఫీ తాగిన తర్వాత ఎక్కువ నీళ్లు తాగడం మంచిది. మీకు ఏ రకం జీన్ ఉందో తెలుసుకోవాలంటే జన్యు పరీక్ష కూడా చేయించుకోవచ్చు. మీ శరీరం కాఫీని ఎలా తీసుకుంటుందో అర్థం చేసుకోవడం వల్ల మీ ఆరోగ్యం, నిద్ర, మానసిక స్థితిని మెరుగుపరచుకోవచ్చు. కాబట్టి మరోసారి కాఫీ తాగే ముందు మీ శరీర తత్వాన్ని కూడా ఒకసారి గుర్తు చేసుకోండి..

## శిలాజిత్‌ను వాడుతున్నారా?.. ఈ మూడు తప్పులను అస్సలు చేయకండి!

శిలాజిత్ అనేది మనలోని బలాన్ని పెచేందుకు, కండరాల బలానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. జిమ్ వెళ్లే చాలా మంది దీన్ని ఎక్కువగా వాడుతుంటారు. కానీ దీన్ని సరైన పరిమాణం, సరైన క్రమంలో ఉపయోగించకపోతే.. దీని ప్రయోజనాలను అస్సలూ పొందలేరు. ఈ విషయం తెలియక చాలా మంది కొన్ని రోజులు వాడిన తర్వాత ఎలాంటి ప్రయోజనాలు లేవని అనుకుంటారు. కాబట్టి దీనిని తీసుకునేటప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇక్కడ తెలుసుకుందాం. ఆయుర్వేదంలో, శిలాజిత్‌ను "రసాయన" అని పిలుస్తారు, అంటే శరీరానికి శక్తివంతమైన టానిక్ అని అర్థం. ఇందులో ఫుల్విక్ ఆమ్లం, 80కి పైగా ఖనిజాలు ఉంటాయి, ఇవి మీ శరీరాన్ని పునరుజ్జీవింపజేస్తాయి. అలాగే ఇది అలసటను తగ్గిస్తుంది, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో పాటు మీ ఎముకలు, కీళ్లను బలపరుస్తుంది. దీన్ని వాడడం వల్ల త్వరగా వృద్యాప్యం కూడా రాదు. అయితే, చాలా మంది దీనిని కొన్ని రోజులు వాడి ప్రయోజనం లేదని మానేస్తున్నారు. కానీ శిలాజిత్ తీసుకునేటప్పుడు ప్రజలు చేసే కొన్ని సాధారణ తప్పుల వల్ల వారు దాని ప్రయోజనాలను పొందట్లేదనే విషయం వారికి తెలియదు. కాబట్టి శిలాజిత్‌ను తీసుకునేటప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఒకసారి చూద్దాం సరైన క్వాంటిటీలో తీసుకోకపోవడం : చాలా మంది త్వరగా బలం రావాలని శిలాజిత్‌ను ఎక్కువ మోతాదులు తీసుకుంటారు.

కొన్నిసార్లు వాటిని తీసుకోవడం కూడా మర్చిపోతారు. ఇలా దీన్ని కరెక్ట్ డైట్‌లో తీసుకోకపోవడం వల్ల దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఇలా దాన్ని తప్పుగా వినియోగించడం వల్ల డబ్బు, సమయం రెండే వేస్ట్ అవుతాయి. కాబట్టి దీన్ని సరైన క్వాంటిటీలో రోజుకు 300 నుండి 500 %ఎస్త్ర% తీసుకుంటే సరిపోతుంది. అది కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇలా చేస్తే మీరు దాని ప్రయోజనాలను పొందుతారు. తప్పుడు పదార్థాలతో తీసుకోవడం: కొంతమంది షిలాజిత్‌ను టీ, కాఫీ లేదా ఆల్కహాల్‌తో కలిపి తీసుకుంటారు. ఇలాంటి పదార్థాలు శిలాజిత్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీని వల్ల మీరు దాని ప్రయోజనాలను పొందలేరు. కాబట్టి దాని లక్షణాలను పెంచడానికి మీరు శిలాజిత్‌ను పాలు, గోరువెచ్చని నీరు లేదా తేనెతో తీసుకోవాలి. ఓపిక లేకపోవడం : శిలాజిత్ అనే తక్షణమే ప్రయోజనాలను అందించేది కాదు. దీనికి కనీసం 6 నుండి 8 వారాల పాటు క్రమం తప్పకుండా వాడితే అప్పుడు మీలో రిజల్ట్ కనిపిస్తాయి. కొన్నిసార్లు, మెదడు, రోగనిరోధక శక్తి లేదా వృద్ధాప్య వ్యతిరేక ప్రభావాలను చూడటానికి 3 నుండి 4 నెలలు సమయం కూడా పట్టవచ్చు. కాబట్టి మీరు దీని ప్రయోజనాలను పొందాలంటే ఓర్పుతో వేచిచూడాల్సి ఉంటుంది. కాబట్టి, శిలాజిత్ పూర్తి ప్రయోజనాలను పొందడానికి, సరైన మోతాదు, సరైన పద్ధతి, ఓపిక అనేది చాలా అవసరం. మరో విషయం ఏమిటంటే మార్కెట్లో ఇప్పుడు చాలా రకాల శిలాజిత్‌లు అందుబాలో ఉన్నాయి. కాబట్టి మీరు కొనుగోలు చేసేప్పుడు అది స్వచ్ఛమైందా, లేదా అనేది కచ్చితంగా తెలుసుకోండి.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

- తక్షణమే బోనస్ 20,000 ప్రకటించేలా ప్రభుత్వం ఒత్తిడి తేవాలి.
- కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించిన జేఏసీ
- ఎమ్మెల్యే లు స్పందించాలి లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తాం
- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ హెచ్చరిక
- కార్మికులను దగా చేసిన సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇప్పటికైనా కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు స్పందించి జీతాలు లాభాల బోనస్ పెంపుదల లో చొరవ చూపాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/26 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బి మధు ,షేక్ షావలి, మల్లెల రామనాథం, గూడేల్లి యాకయ్య, కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో ఈరోజు ప్రకటించిన లాభాల వాటాలో 36 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని కేవలం 500 రూపాయలు పెంచి, చేతులు దులుపుకుందన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల ఓట్లతో గెలిచిన కోల్బెల్టు ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదు సమాధానం చెప్పాలని అన్నారు.కాంట్రాక్టుర్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘ ల జేఏసీ నాయకులు విమర్శించారు.. లాభాల బోనస్ లో 20000 ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు. బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలన్నారు. అలా చెల్లించినాకూడా ప్రతి కాంట్రాక్ట్ వర్కర్ కి 20 వేల రూపాయలు లాభాల వాటా వస్తుందనీ అన్నారు . గతంలో అనేకమార్లు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బాధలపై సానుభూతి పలుకులు పలికిన ఇందన శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు గానీ, జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి పక్కనే కూర్చొని ఒక్క మాట కూడా మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయారనీ విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు , ప్రాతినిద్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారనీ ఎద్దేవ చేశారు.సింగరేణి యాజమాన్యం దగ్గర నుండి కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు తమ డబ్బుల కోసం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ అన్నారు. ఇది 36వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమతో రక్తంతో 6395 కోట్ల రూపాయలు లాభాలు అర్జించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల లేకుండా ఒక్క రూపాయి కూడా లాభాలను సాధించలేని సింగరేణి యాజమాన్యం ఆ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో సరైన వాటా ఇవ్వకుండా వేతనాలు పెంచకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదనీ ఆవేదన వ్యక్తం చేశారు

నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 20 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా సముచిత స్థాయిలో ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తి అలుముకొంటుందనీ అన్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు వేతనాలు పెంచుతామని,లాభాల వాటా పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులతో పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కోల్ బెల్ట్ ఎంఎల్ ఎ స్పందించి లా భాల వాటాను పునః సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులకు సముచితమైన లాభాల వాటాను ఇప్పించాలని, జి.ఒకి అదనంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు .లేనియెడల గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంఎల్ ఎ లకు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి , ఎమ్మెల్యేలకు పడుతుందని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్యా రమేష్ సతీష్ తాండ్ర విజయ్, రాజశేఖర్ , నుణావత్ విజయ్, గూగులోత్ సక్రాం, మాతంగి రాజేష్ ,భాస్కర్, రాణి, సునీల్, రాధ తదితరులు పాల్గొన్నారు.




## నవోదయలో సీటు సాధించిన రమేష్ నవోదయ కోచింగ్ సెంటర్ విద్యారికి సన్మానం



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 26( అక్షరం న్యూస్)
కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నవోదయకు ఎంపికైన అర్బన్ విద్యార్థినిని, నవోదయ కోచర్ ను చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు సన్మానించి అభినందించారు. జాతరగొండ సతీష్ సువర్ణ ల కుమారుడు కౌశిక్ 1పతరగతి నుండి 4వతరగతి వరకు స్థానిక ఘండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో చదివి ప్రతిభ రమేష్ నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకుని చొప్పదండి మండలం లో అర్బన్ సీటు సంపాదించిన విద్యార్థి ని సన్మానించి, అభినందనలు తెలిపారు కమిషనర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పేద విద్యార్థులకు మంచి విద్యా ను లాభాపేక్షలేకుండ గత 30 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ కు విద్యార్థులను పంపిస్తూన్న మొలుమూరి రమేష్ ని సన్మానించి అభినందించారు

## ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

- పెత్తందార్లు, ప్రజా వ్యతిరేక పాలకులపై పోరాటాలు చేద్దాం
- కంచర్ల జమలయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /26 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనంగా అంతా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. ఐలమ్మ జయంతిని పురుస్కరించుకుని స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ధీరత్వానికి, పోరాట పటిమకు ఆమె ప్రతీక అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తిరుగుబాటు చేసిన ఆమె పోరాట పటిమ చిరస్మరణీయం అన్నారు. చేతికందిన వంటను దొరలు దౌర్జన్యంగా దోచుకునే ప్రయత్నం చేస్తుంటే ఆమె ప్రతిఘటించి ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని నింపిందన్నారు. అప్పటి రోజుల్లోనే జనాల్లో చైతన్యాన్ని నింపి పెత్తందార్లను తరిమికొట్టిందని చెప్పారు. ఇలాంటి వీరనారిని అంతా స్పూర్తిగా తీసుకోవాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా హక్కులను, కార్మిక చట్టాలను కాలరాస్తోందని, ప్రజలకు శ్రేయస్కర పాలనను అందించాల్సిన ప్రభుత్వాలు ప్రజలపై పెత్తనం చేస్తూ ప్రజా ఆస్తులను లూఠీ చేస్తూ బడా కంపెనీలకు కారుచౌకగా కట్టబెడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందన్నారు. ఇలాంటి పాలకులపై ఐలమ్మ స్పూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మతాలు, కూలాలపేరుతో చిచ్చురేపుతున్న కషాయి వాదులను అంతా ఏకమైన గద్దెదింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్ నేరెళ్ల రమేష్ సిపిఐ నాయకులు ధర్మరాజు రామకృష్ణ ఎస్కే జలీల్ సోమయ్య చింతల్ రాజు బిసి సంఘం నాయకులు అజితు జంగంపల్లి రాజు నాగేలి మల్లయ్య మోహన్ ప్రసాద్ మురళి మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్ కే. షాహిన్ తది తరులు పాల్గొన్నారు.

## గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

- సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /26 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :
నలుగురికి సేవ చేస్తూనే ఆటో మొబైల్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. లక్ష్మిదేవిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగా సీతారాములు మాట్లాడుతు సేవా కార్యక్రమాల ద్వారా జిల్లా వాసులకు సుపరిచితుడైన గుండపునేని సతీష్ నలుగురి ఉపయోగ పడే విధంగా కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పెట్టి పేద విద్యార్థులకు అండగా నిలబడ్డ విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల కార్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆటోమొబైల్ రంగ వ్యాపారంలో అడుగుపెట్టి నేడు అందరికి అందుబాటులో ధరల్లో వాహన స్పేర్ పార్ట్స్ అందించాలనే సుప్రీమ్ ఆటో మొబైల్ షోరూమ్ నెలకొల్పడం అభినందనీయమని యువత సతీష్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌కు తొమ్మిది రోజులు సెలవు రైతులు గమనించగలరు

- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం,



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 26 /అక్షరం న్యూస్:
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు 9 రోజులు సెలవు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పండుగ సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్పర్సన్ స్వప్న సదానందం మాట్లాడుతూమార్కెట్ సెలవు దినాల్లో రైతులు పండించిన పంటను మార్కెట్ కు తీసుకువచ్చి రైతులు ఇబ్బందులకు గురి కావద్దని రైతులకు సూచించారు.

## చాకలి ఐలమ్మ పోరాటం స్పూర్తిదాయకం

- ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్: మహేష్ కుమార్



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 26/ అక్షరంన్యూస్:
భూమి భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐల మ్మ ప్రదర్శించిన పోరాట పటిమ స్పూర్తిదా యకమని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు శుక్రవారం ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్ర హానికి ఆయన పూలమాలవేసి ఘనంగాని వాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ర జక సంఘం అధ్యక్షుడు సాయి ప్రసాద్ సొ సైటీవైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మహేష్ వి ద్యా సాగర్ సత్యం శంకర్ చరణ్ బుచ్చ య్య స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్డుపై వరద నీరు



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్)
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొలనూరు రైతు వేదిక సమీపంలో ఉన్న వరద కాలువ విపరీతంగా ప్రవహిస్తుంది వర్ధకాలువ ఎక్కువ రోడ్డుపై నుండి ప్రవహించడంతో ఓదెల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లే వాహనాలకు ఇబ్బంది కరమైన వాతావరణం ఏర్పడింది కోట్లు ఖర్చుపెట్టి రహదారి నిర్మాణం చేశారు గాని ఇలాంటి వర్ధకాలకు శాశ్వతమైన పరిష్కారం చేయలేకపోయారని వాహనదారులు మండిపడుతున్నారు విషయం తెలియక ఇంత దూరం వచ్చిన తర్వాత వరద ఉధృతిని చూసి మళ్లీ వెనక పోయి ఇటు తండా మీదికి వెళ్లి తిరిగి వెళ్లడం జరుగుతుందని కనీసం అధికారులు వరద హెచ్చరిక సూచికలను పెట్టకపోవడం చాలా బాధాకరమని చాలా దూరం ప్రయాణం చేసిన తర్వాత మళ్లీ వెనుకకు వెళ్లి తిరిగి రావడం జరుగుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం ఈ వర్ధకాలకు శాశ్వతమైన పరిష్కారం చేసి వాహనదారులకు ఎలాంటి వర్ధముప్పు లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు

## భవన నిర్మాణకార్మికుల నూతన గ్రామ కమిటీల ఎన్నిక



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 26/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని మాచాపూర్ పెద్దారెడ్డి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ కమి టీలను శుక్రవారం ఎన్నుకున్నారు ఎల్లారె డ్డివ్యవస్థాపకఅధ్యక్షుడుమర్లు సాయిబా బుఅధ్వర్యంలో మాచపూర్ పెద్దారెడ్డిగ్రామ అధ్యక్షుడిగా విజయరావు ఉపాధ్యక్షుడి గా లక్ష్మణ్ కాంతం ప్రధానకార్యదర్శిగా బాబు కార్యదర్శిగా సాయిలుకోశాధికారిగా పద్మా రావు ప్రచార కార్యదర్శిగా మల్లేశం సలహా దారుగా గంగయ్య లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు మర్లు సాయిబాబా మాట్లాడుతూ నిజమైన భవ న నిర్మాణకార్మికులు ప్రతిఒక్కరు లేబర్ కా ర్డు కలిగి ఉండాలనీ సూచించారు వెల్ఫేర్ బోర్డును ప్రవేట్ పరంచేయవద్దని కోరారు ఈకార్యక్రమంలోభవన నిర్మాణ మండల నాయకులుదేవయ్య బిక్కనూరు గ్రామ అ ధ్యక్షులుఆంధ్రయ్యపెద్దరెడ్డి మాచాపూర్ గ్రా మభవన కార్మికులు నారాయణదత్తుసా యిలు ఎల్లయ్య చంద్రబాబుతదితరులు పాల్గొన్నారు

# దుర్గామాతకు ఘనంగా బోనాలు సమర్పించిన భక్తులు





ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 26

(అక్షరం న్యూస్ ) ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో భక్త ఆంజనేయస్వామి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాతకు ఘనంగా శుక్రవారం బోనాలు సమర్పించిన . భక్తులు ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం అమ్మవారికి ప్రతి ఇంటికి బోనాలు సిరే సారెలు సమర్పించారు ఈ సందర్భంగా భక్తులు ఊరేగింపుగా బోనాలు ఎత్తుకొని శివశక్తుల పూనకాలతో. అమ్మవారికి బోనాలు సమర్పించారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి మాల ధారణ చేసిన యువకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.



## రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

- గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తాం
- సర్వసభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి



కరీంనగర్/చిగురుమామిడి/అక్షరం న్యూస్/

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి తెలిపారు.శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సర్వసభ్య సమావేశంలో సంఘం కార్యనిర్వహణ అధికారి కాటం నరసయ్య గడిచిన ఆరు నెలల కాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీల జమ,ఖర్చులను సమావేశంలో చదివి వినిపించారు.అనంతరం చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం పరిధిలో సభ్యులకు 10కోట్ల 18లక్షల 37వేల రూపాయలను క్రాప్ లోన్ 3కోట్ల 35లక్షల 49వేల రూపాయల దీర్ఘకాలిక,కర్షక మిత్ర లోన్ ఇవ్వడం జరిగిందన్నారు.అర్హులైన సభ్యులందరు సంస్థలో లోన్ తీసుకొని ఆర్థిక అభివృద్ధి చెందుతూ,తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు.గత యాసంగి సీజన్లో సంఘ పరిధిలోని 8గ్రామాలలో మొత్తం 1లక్ష 33వేయిల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.చిగురుమామిడి మండల పరిధిలో స్థలం కేటాయించి గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చెయ్యానున్నట్లు చెప్పారు.చిగురుమామిడి,ఇందుర్తి,రేకొండ సెంటర్ ల ద్వారా రైతులకు ఎరువులను అందిస్తూ రైతులకు పటిష్టమైన చర్యలు ఇస్తున్నట్లు తెలిపారు.పాలకవర్గం కాలపరిమితిని పొడిగించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సభ్యులు సభలో ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు తాళ్ళపెల్లి తిరుపతి,కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్,చాడ శ్రీధర్ రెడ్డి,పేరాల లక్ష్మీ, బండి లక్ష్మి, సంఘ సెక్రెటరీ కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది శ్రీనివాస్,కుమారస్వామి,లింగయ్య,పవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజక అభివృద్దే నా ధ్యేయం

- నియోజకవర్గం లోని పార్టీ కోసం పనిచేస్తే కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది.
- ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్




కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:

హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్దే తమ ధ్యేయమని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి కాపాడుకుంటుందని ఎమ్మెల్సీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బల్మూర్ వెంకట్ అన్నారు.రజక సంఘం ఆహ్వానం మేరకు....చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో వెంకట్ పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వెంకట్ మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, టికెట్ విషయంలో ఎవరైనా ఆశాభావం ఉండొచ్చని తెలిపారు.ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం లోని మృతుల కుటుంబాలను పరమర్శించి వారి కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడిచిన పాఠశాలలపై ఆర్ జె డికి ఫిర్యాదు



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 26/అక్షర న్యూస్:

హుజురాబాద్ పట్టణంలోని పలు పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం అలాగే ప్రభుత్వ సెలవులో పాఠశాల నిర్వహించిన పాఠశాలలపై రీజనల్ జాయింట్ డైరెక్టర్ కి బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ పిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్పెషల్ క్లాసుల పేరిట విద్యార్థులను మానసిక ఒత్తిడి గురి చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి కి పలు మార్లు పిర్యాదు చేయడంతో పట్టణంలోని ప్రతి పాఠశాలకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యాశాఖ అధికారి ఆదేశాల ను బేకర్ చేస్తూ, పాఠశాల నిర్వహించిన పాఠశాలలపై రీజనల్ జాయింట్ డైరెక్టర్ కి పిర్యాదు చేసినట్లు రేవంత్ తెలిపారు. ఆర్ జె డి పిర్యాదుపై సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.

## ఇండ్ల మధ్యనే చెరువును తలపిస్తున్న మురుగునీరు విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలు

- పట్టించుకోని అధికారులు



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్)

ఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామంలోని శివగట్టు మల్లన్న ఆలయ సమీపంలో ఇండ్ల మధ్య చెరువులు తలపిస్తున్న మురుగునీరు ఇండ్ల మధ్యనే ఉండడంతో ప్రజలకు అనేక విష జ్వరాల బారిన పడుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు అసలే వర్షాకాలం అందులో పండగ నీరు మొత్తం రంగు మారి విషవాయువును వెదజల్లుతూ ఉన్నాయని ఇంత జరిగిన ఇప్పటివరకు ఈ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవని విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలు కురుస్తుండటంతో గ్రామ మురుగు నీరు,చేరి ఎటు పోలేని పరిస్థితిలో ఉండడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడదని . వెంటనే అధికారులు స్పందించి మురుగునీరుని తొలగించి విష జ్వరాల భారి నుండి ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధంపై రాలీ




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:

జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటరీ విద్యార్థి ఆధ్వర్యంలో పట్టణంలోని అబాధి జమ్మికుంటలో విద్యార్థులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జీ ఎం. శ్రీధర్, మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ విశ్వనాథరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- ఐలమ్మ పోరాట స్పూర్తి యువతకు ఆదర్శం
- తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఇంచార్జ్ రాచపల్లి సాగర్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్:

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హుజూరాబాద్ లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వాముల, నిజాం నిరంకుశత్వంపై పోరాడిన వీరవనితగా, తెలంగాణ తల్లిగా ఆమెను ప్రభుత్వం గౌరవిస్తుంది.'నా భూమి–నా పంట' అంటూ ఆమె చేసిన తిరుగుబాటు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి నాంది పలికింది.ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి ఎంతో స్పూర్తిదాయకం. ఆమె చరిత్రను, పోరాట స్పూర్తిని భవిష్యత్ రాబోయే తరాలు కూడా కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనిగరం తరుణ్ కుమార్, కుక్కల రాహుల్, సిలివేరి అభిలాష్, అజయ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మైనారిటీ గురుకుల విద్యార్థి ఎంపిక



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 26/ అక్షరంన్యూస్:లింగంపేట మండల కేంద్రం లోని మైనారిటీ గురుకులకళాశాలకు చెంది న విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడు కళాశాలకుచెందినఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంచదువుతున్న అవినాష్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శిశు మం దిర్ పాఠశాలలో జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో తనసత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లుకళాశాల పిడి సాయి లు తెలిపారు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు నిజామాబాద్ జిల్లా ముప్కా ల్ గ్రామంలోఈనెల28వ తేదీవరకుజరుగు తాయన్నారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కైన విద్యార్థి అవినాష్ కు కళాశాల ప్రిన్సిప ల్ మధుసూదన్ రావు అభినందించారుఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధించి జాతీయ స్థాయి పోటీలోరాణించి కళాశాలకు త ల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్టలు తీసుకు రావాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందంతదితరులు పాల్గొన్నారు

## 29న సరూర్నగర్ లో జరిగే బతుకమ్మ సంబరాలకు మహిళలు పెద్ద ఎత్తున "తరలిరావాలి"

- జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత పిలుపు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్): ఈనెల 29న సరూర్నగర్ లో జరిగే బతుకమ్మ సంబరాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా లోని మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ మంత్రి సీతక్క, సునీతారావు ఆదేశాలతో గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన వివిధ జిల్లాల అధ్యక్షురాళ్లతో సమావేశం నిర్వహించారని అన్నారు. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కహాజరయ్యారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనితఅన్నారు. మంత్రి సీతక్క మహిళా సాధికారిత మహిళల బలోపేతం పై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే ఈనెల సెప్టెంబర్ 29 సరూర్నగర్ లో జరిగే బతుకమ్మ సంబరాలకు భారీ ఎత్తున మహిళలు తరలి రావాలని అన్నారని అన్నారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఎన్నడు లేని విధముగా రికార్డు స్థాయిలో 10 వేల బతుకమ్మలతో వేడుకలు నిర్వహించాలని అన్నారు. ఈ గాంధీభవన్లో జరిగిన సమావేశంలో వివిధ జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు పాల్గొన్నారని అన్నారు.

## విద్యా అభ్యసనలో తల్లితండ్రుల సూచనలు కీలకం

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయరావు



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్, కమీషనర్ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ ఆదేశానుసారంగా శుక్రవారం రోజున హుజురాబాద్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు అధ్యక్షతన అధ్యాపకులు ,తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు మాట్లాడుతూ విద్యార్థి హాజరుకావడం,క్రమశిక్షణ,ఆహారపు అలవాట్లు,మత్తుపదార్థాల ప్రభావం,ఇంటిపని,పరీక్షలకు సంబంధించి...పలు అంశాలు విశార్థుల తల్లితండ్రుల ముందు ఉంచి ఒక్కో అంశం గురించి క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంలో తల్లి తండ్రుల నుండి వచ్చిన సూచనలను రాసుకోవడం,కొన్ని సమస్యలకు వెంటనే సమాధానం ఇచ్చారు.తల్లితండ్రుల తరుపున యం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... విద్యార్థుల అభివృద్ధిని కోరుకునేది కేవలం గురువులు మాత్రమే కావున మీరు క్రమంతప్పకుండా కళాశాలకు హాజరు కావాలని చెప్పి,సూచనలు చేశారు. విద్యార్థి మంచి ఫలితాలు సాదించాలంటే క్రమంతప్పకుండా కళాశాలకు హాజరు కావాలి,ప్రతీ రోజు మీరు మీ మీ తల్లి తండ్రుల కు సహకరిస్తూ, అన్నీ రకాల పరీక్షలకు హాజరు అయ్యి,ఎలాంటి దురలవాట్లకు ఆకర్షితులు కావద్దని,మెరుగైన సమాజం కొరకు భావిపౌరులు మీరే కాబట్టి మీ బంగారు భవిష్యత్ ను ఈ కళాశాల స్థాయి నుండే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి అని,అందుకు ప్రిన్సిపాల్ గా నేను,మా అధ్యాపకులు అందరూ కూడా మీ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతామని,అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతీ తరగతి గదిలో సి సి కెమెరాలు ఏర్పాటు, అన్ని వసతులతో కూడిన విశాలమైన క్రీడా మైదానం, పలు రకాల పరీక్షలకు హాజరు కావడం కొరకు చక్కని గ్రంథాలయం,ఒత్తిడిలేని విద్యను అందిస్తున్నాం అని ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు ముగింపు సందేశం ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, సుగుణ, తులసీదాసు ,రాజశేఖర్ వాసుదేవా రావు ,మల్లారెడ్డి మురళీ మోహన్ ,రమణ ,సాయి చరణ్, రాజేందర్ ,రామ్ రాజ్ ,తల్లి తండ్రులు,కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరిలో గుర్తు తెలియని వ్యక్తి శవం



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 26: గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరి మర్రికుంట చెరువులో శుక్రవారం చోటు చేసుకుంది. మర్రికుంట చెరువులో సుమారు 40 నుండి 45 సంవత్సరాల మధ్య వయ స్సు కలిగి నలుపు రంగు చొక్కా, నలుపు పాయింట్ వేసుకొని చామన చాయ రంగు కలిగి ఉన్న వ్యక్తి మర్రికుంట చెరువులో పడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చెరువు నుండి బయ టకు తీసి జనగామ జిల్లా ఆస్పత్రి మార్చురికీ తరలించారు. మృతుడికి సంబంధించిన బందువులు ఎవరైన ఉంటే 8712685211, 8712685035 నెంబర్లకు సంప్రదించాలనీ ఎస్ఐ. డి.నరేష్ తెలిపారు.

## చిన్న బోనాలలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- విగ్రహం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తా
- మాజీ బిజెపి కౌన్సిలర్ బోల్లం నాగరాజు గౌడ్



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)బీ సిరిసిల్ల సిరిసిల్ల పట్టణం మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు చిన్న బోనాల లోని రజక సంఘం ఆధ్వర్యంలో 130 సంవత్సరాల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ1895 సెప్టెంబర్ 26న ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి లోని ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారని అన్నారు. నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆయుధాలు ధరించకుండా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈమె వీరత్వాన్ని మన మహిళా లోకం స్ఫూర్తిగా తీసుకోవాలని మరియు చాకలి ఐలమ్మ చిత్రపటాలకే కాకుండా రానున్న రోజుల్లో చిన్న బోనాలలో ఆమె విగ్రహా ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని రజక సంఘం నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పున్నం దేవయ్య, కాసర్ల చంద్రయ్య, పున్నం మల్లేశం, పున్నం నాగరాజు, బండి శ్రీనివాస్, పున్నం శంకరయ్య, అలవాల శ్రీనివాస్, పున్నం దేవయ్య, బోనాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెవెన్ హిల్స్ ఆసుపత్రికి జీ - తెలుగు అచివమెంట్ అవార్డు ప్రదానం




మద్నూర్ /సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

వైద్య రంగంలో పేద ప్రజలకు మేము ఉన్నామని భరోసా కల్పిస్తూ వారి సంపూర్ణ ఆరోగ్య సేవాలు అందిస్తున్న కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో గల సెవెన్ హిల్స్ మల్టిపర్పస్ ప్రవేటు ఆసుపత్రి కి జీ - తెలుగు ఆచివమెంట్ అవార్డు దక్కడం జరిగిందని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు. శుక్రవారం రోజున హైదరాబాద్ పట్టణంలో జీ - తెలుగు ఆచివమెంట్ అవార్డు ప్రదానం ఉన్నత సంస్థ అధికారులు, బి. ఆర్. ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్లా ఎమ్మెల్యే తారక రామ రావు, ఏ. ఐ. జీ. వైద్య నిపుణులు పద్మవిభూషణ్ డా. నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో లో సెవెన్ హిల్స్ ఆసుపత్రి లో వైద్య సేవాలు అందిస్తున్న వైద్యురాలు డా. వాగ్దేవి, డా. దివ్యా భవాని కు ప్రదానం చేశారు. సంస్థ యజమానులు బాన్సు వాడ పట్టణంలో ఉన్నటువంటి సేవా రంగాలను వారు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనాలు తెలిపారు. బి. ఆర్. ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామ రావు మాట్లాడుతూ సెవెన్ హిల్స్ ఆసుపత్రి లో పేద ప్రజలకు అందుతున్న అన్ని రకాల శస్త్రా చికిత్సల యొక్క సేవాలు అభినందనీయం అనీ తెలిపారు. వైద్యులు ఎల్లప్పుడూ రోగస్థుల పట్ల, వారి ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు వారు తమ యొక్క కుటుంబ సభ్యులుగా పరిగనించి వారికి వైద్య సేవాలు అందిస్తారని తెలిపారు. సమావేశంలో సెవెన్ హిల్స్ వైద్యులు డా. దివ్యా భవాని, డా. వాగ్దేవి మాట్లాడుతూ బాన్సువాడ కేంద్ర ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి ఆసుపత్రి కి వచ్చే పేషంట్లకు మంచి వైద్యం తో పాటు వారికి మనోధైర్యం కల్పించి వారి యొక్క రోగాన్ని పూర్తి స్థాయిగా తగ్గే విధంగా వైద్య సేవాలు అందిస్తున్నామని తెలిపారు. మా ఆసుపత్రి యొక్క వైద్య సేవాలు పట్టణం తో పాటు పక్కకు ఉన్నటువంటి రాష్ట్ర సరిహద్దు నియోజక వర్గాలు జుక్కల్, ఎల్లారెడ్డి గ్రామ స్థాయిలలో అన్ని గ్రామాలలో ఉచిత వైద్య సేవాలు క్యాంపుల ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. సెవెన్ హిల్స్ ఆసుపత్రి లో అనుభవం కలిగిన వైద్యులు ఉండటం మూలంగా ఆసుపత్రి కి వచ్చే పేషంట్లకు వైద్య సేవలా ద్వారా వారి యొక్క రోగాలను తొందరగా తగ్గే విధంగా వారు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండే విధంగా పలు సూచనలు, సలహాల ద్వారా వారికి మనోధైర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. 2025-26 సంవత్సరానికి జీ - తెలుగు ఆచివమెంట్ అవార్డు సెవెన్ హిల్స్ ఆసుపత్రి కి అవార్డు ప్రదానం చేయడం వలన, బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాల ప్రజలు అభినందనాలు సోషల్ మీడియా, వాట్సాప్, ఫెసబుక్, ట్విట్టర్ ద్వారా వ్యక్త పర్చడం జరుగుతుంది.






## జమ్మికుంటలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రులకు వినతి....



- మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబు కు మేమొరండం అందజేసిన లాయర్లు.
- సానుకూలంగా స్పందించిన మంత్రులు..

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 26/అక్షర న్యూస్:

జమ్మికుంట,వీణవంక,ఇల్లందుకుంట మండలాలకు సంబంధించి జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబుకు మెమొరండం అందజేశారు లాయర్లు.శుక్రవారం రోజున హైదరాబాద్ నగరంలోని మినిస్టర్ క్వార్టర్స్ వారిని సుమారు 30 మంది లాయర్లతో కలిశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగళ పవన్ కుమార్,ఎభూషి లింగారెడ్డి,నక్క సత్యనారాయణ,మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతాల శ్రీనివాస్,రావిగంటి మధు బాబు,పిట్టల రాజేష్,అబ్బరవేణి రాజు,యంగల లింగమూర్తి,గూడేపు వంశీ కృష్ణ,గుండా వరప్రసాద్,మారపల్లి శ్రీధర్,దుడపాక శ్రీనివాస్,గోపరాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 26: కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. ఊరూరికి బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమాలు-ఇంటింటికి కేసీఆర్ పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పతేషాపూర్, ఇబ్రహీంహర్, లక్మితండ, మాదారం, సోమయ్యకుంటతండ, దాసన్నగూడెం, ఖిలాషాపూర్ గ్రామాలలో శక్రవారం జరిగిన కార్యక్రమాలలో రాజయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖిలాషాపూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతు రాజుగా బతకాడని, ఇప్పుడు రైతుల పట్ల రాక్షసుడి లాగా రేవంత్ రెడ్డి మారానని ఆయన అన్నారు సమావేశంలో సేషన్ ఘనపూర్ ఘనపూర్ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్చార్జ్ వై.కుమార్ గౌడ్, ము సిపట్ల విజయ్, కొయ్యడ స్వామి, కావటి రాజయ్య రఘు, జోసఫ్,రాజు, సునీత తదితరులు పాల్గొన్నారు..



## జిల్లా పోలీస్ కార్యాలయంలో బతుకమ్మ "సంబరాలు"



- **సంబరాల్లో పాల్గొన్న పోలీసు కుటుంబాలు**
- **వేడుకలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితె**

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ సంబరాలు పోలీస్ కుటుంబాల సమేతంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను పువ్వులతో పూజించడం తెలంగాణ ప్రజల గొప్ప సంస్కృతి అని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు,కోలాటాల మధ్య బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి ఆట పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరుపుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే అందంగా సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సిఐ రవి, ఆర్ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఏఓ పద్మ, ఎస్ఐ లు సిబ్బంది పోలీస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓజి తొలిరోజు 154 కోట్ల కలెక్షన్

సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధాన మిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.154 కోట్లకుపైగా వసూలు చేసిం దని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటిం చింది. ఈ మేరకు పవర్‌ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది.

## వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్‌లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్ నగర్‌లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

### పాక్ ఓవర్ యాక్షన్ ఆటగాళ్లపై నిషేధం

ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారిగా తలపడనున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో పాకిస్తాన్‌ను టీమిండియా చిత్తుగా ఓడించింది. ఇప్పుడు, సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు హ్యాట్రిక్ విజయాలు సాధించి తన టైటిల్‌ను కాపాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టైటిల్ పోరుకు ముందు పాకిస్తాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలవచ్చు. అయితే, పాక్ ఇద్దరు ఆటగాళ్లు హారిస్ రౌఫ్, సాహిబ్‌జాదా ఫర్హాన్ నిషేధం ఎదుర్కోవలసి రావొచ్చు. దీనికి ప్రధాన కారణం బయటపడింది. ఆసియా కప్ 2025లో టీమిండియాతో జరిగిన మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ వింత చర్యలతో టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహానికి కారణమైంది. దీనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసి మ్యాచ్ రిఫరీకి ఫిర్యాదు చేసింది. ఈ కేసులో విచారణ సెప్టెంబర్ 26 శుక్రవారం జరుగుతుంది. ఇద్దరు ఆటగాళ్లు దోషులుగా తేలితే, వారిపై తీవ్ర చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఫైనల్ మ్యాచ్ ఆడకుండా కూడా వారిని నిషేధించే అవకాశం ఉంది.సెప్టెంబర్ 21న దుబాయ్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ సూపర్ ఫోర్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ రెండోసారి తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో, పాకిస్తాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సాహిబ్‌జాదా ఫర్హాన్ హాఫ్ సెంచరీ సాధించిన తర్వాత ఏకే 47 పేల్చుతూ సంబరాలు చేసుకున్నాడు. ఆ తర్వాత పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో విమానాలను నేల కూల్చినట్లు సంజ్ఞ చేశాడు.

# బయటి శక్తుల ప్రభావంతో గెలిచిన బిఎంఎస్ గెలుపు అనైతికం

- **ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బాబర్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ కాకుండా ఇతర యూనియన్లు గెలిచిన ప్రతిసారి కార్మికులు అనేక నష్టాలకు గురయ్యారని ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా అన్నారు. నిన్న జరిగిన ఎన్నికల్లో బయట శక్తులు అధికార దుర్వినియోగం చేశాయని, ఇది అనైతిక విజయం అని అన్నారు. ఎన్ టి పి సి కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో అన్ని శక్తులు ఏకమై ఐఎన్టియుసిని బలహీనపరచడానికి కుట్రలు చేసిన తాము మాత్రం కార్మికుల వెంటే ఉంటూ కార్మిక వర్గానికి నష్టం జరగకుండా అండగా ఉంటామని ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా అన్నారు, శు క్రవారం పి టి ఎస్ కాలనీ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, గురువారం జరిగిన కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్టియుసిని ఓడించడం కోసం స్థానికంగా ఉన్న రాజకీయ పార్టీలు కొంతమంది నాయకులు ఏకమై కుట్రలు చేశారని అన్నారు బిఎంఎస్ కార్మిక సంఘానికి 49.04 శాతం ఓట్లు, ఐ ఎన్ టి వి సి కి 45. 19 శాతం ఓట్లు లభించాయని అన్నారు. రామగుండంలో ఎన్టిపిసి యాజమాన్యం చేసే ప్రతి కార్యక్రమంలో తమకు పాల్గొనే హక్కు ఉంటుందని అన్నారు. కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓడిపోయిన మేము కార్మికులకు అండగానే ఉంటామని అన్నారు,గెలుపొందిన బిఎంఎస్ కార్మిక సంఘానికి స్వాగతిస్తు వారికి సహకరిస్తామని అన్నారు. సుమారు 35 సంవత్సరాల తర్వాత బి ఎం ఎస్ రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టులో స్వల్ప ఓట్లతో గెలుపొందని అన్నారు, గెలుపొందిన యూనియన్ ను యాజమాన్యం లొంగు తీసుకొని కార్మికుల హక్కులు హరించే విధంగా వ్యవహరిస్తే సహించమని,కార్మికులకు అండగా ఉంటూ అడ్డుకుంటామని అన్నారు, రామగుండం ఎన్టీపీసీ నుండి ఐఎన్టియుసి నాయకుడు ఒకరు ఎన్ బి సి లో పాల్గొంటారని అంతేకాక స్థానికంగా ఉండే అన్ని కమిటీల్లో ఉంటూ కార్మికులకు న్యాయం చేయడంలో ముందుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య రాజేశ్వర్ మాట్లాడుతూ ఐఎన్టీయూసి నీ బలహీనపరిచినందుకు కొంతమంది నాయకులు కుట్రలు చేసి కార్మికులను మభ్యపెట్టి మరి కొంతమందిని స్థానిక ప్రజా నిధులచే కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి బి ఎం ఎస్ కార్మిక సంఘాన్ని గెలిచే విధంగా సహకరించారని అన్నారు, అయినా ఐ ఎన్ టి యు కార్మికుల పక్షాన ఉంటూ పోరాడుతుందని స్పష్టం చేశారు విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు భూముల చందర్ ఏ సత్యనారాయణ, భాస్కర్ తో పాటు పలువురు పాల్గొన్నారు .

# ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు.

- **ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తెల్లం..**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/సెప్టెంబర్ 26/ అక్షరం న్యూస్ : శ్రీ దేవి శరన్నవత్రుల సందర్భంగా భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఆర్ ఐ బుద్ధ నరసింహారావు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 11:30 నుండి ప్రారంభం అయిన ముగ్గుల పోటీలకు భద్రాచలంలో వివిధ ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతి బి రాజేశ్వరి, రెండవ బహుమతి బి వాణి, మూడో బహుమతి ప్రియ, నాలుగో బహుమతి వశం హరిప్రియ, ఐదవ బహుమతి హానిష గెలుపొందారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని , అమ్మ వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందించిన దాత సమ్మక్క సారక్క దేవుడమ్మ తూరుబాక కి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, సాయి కౌశిక్, గణేష్, వినీత్, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,కైక, కుమారి,అనిత, ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, మహేష్, సంతోష్, హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు




# ఫైనల్‌లో పాకిస్తాన్‌తో తలపడనున్న భారత్




ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ భారత్, పాకిస్తాన్ మధ్య జరగనుంది. ఆసియా కప్ చరిత్రలో ఇరు జట్లు టైటిల్ కోసం తలపడటం ఇదే తొలిసారి. ఈ సీజన్‌లో ఇరు జట్లు 2 సార్లు తలపడ్డాయి. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ టీమ్ ఇండియానే గెలిచింది. అయితే ఇప్పుడు ఫైనల్, సూర్యకుమార్ యాదవ్ అండ్ టీమ్ సల్మాన్ అలీ ఆగా, అతని ఆటగాళ్లను తేలిగ్గా తీసుకోకూడదు భారత క్రికెట్ జట్టు గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లను గెలుచుకుంది, ఇందులో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ కూడా ఉంది. సూపర్-4లో రెండు మ్యాచ్‌లు గెలిచి టీమ్ ఇండియా ఆసియా కప్ 2025 ఫైనల్‌కు చేరుకుంది, దీని మొదటి మ్యాచ్ కూడా పాకిస్తాన్‌తోనే జరిగింది. సూపర్-4లో మొదటి మ్యాచ్‌లో టీమ్ ఇండియాతో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ శ్రీలంక, బంగ్లాదేశ్‌లను ఓడించింది. ఫైనల్ మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 28న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. భారతదేశం సమయం ప్రకారం ఫైనల్ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సమయంలో యూఏఈలో సాయంత్రం 6:30 అవుతుంది.గ్రూప్ దశలో ఈ రెండు జట్లు తలపడినప్పుడు భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు తీశాడు. భారత్ తరపున సూర్యకుమార్ యాదవ్ (47) అత్యధిక పరుగులు చేశాడు. సూపర్-4లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది, అభిషేక్ శర్మ పాకిస్తాన్ బౌలర్లను చితకబాదాడు. అతను 39 బంతుల్లో 74 పరుగులు చేశాడు. ఇప్పుడు వరుసగా మూడో ఆదివారం మరోసారి భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది, అయితే ఇది గత రెండు మ్యాచ్‌ల కంటే పెద్దది. ఎందుకంటే ఇది టైటిల్ కోసం పోరాటం. ఇప్పటికే రెండుసార్లు ఓడిపోయి తీవ్ర అవమానాలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్ ఎలాగైనా భారత్‌పై పైచేయి సాధించాలనే కసితో ఉంది. అందుకే ఈసారి కచ్చితంగా భారత్ అందుకు తగ్గట్టుగానే పకడ్బంధిగా రెడీ అవుతోంది. సెప్టెంబర్ 2022లో పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది, ఆ తర్వాత భారత్ పాకిస్తాన్‌ను వరుసగా 5 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఓడించింది. హెడ్ టు హెడ్‌లో భారత్దే పైచేయి. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఆసియా కప్‌కు అధికారిక బ్రాడ్‌కాస్టర్. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.సోనీ లివ్ , ఫ్యాన్ కోడ్ యాప్, వెబ్‌సైట్‌లో భారత్, పాకిస్తాన్ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609